

ఎఫ్-15 కూలిన తర్వాత.. అనుచరులపై అరిచిన ట్రంప్


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




మరో 100 జన్మలైనా అమరావతి పూర్తికాదు


ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 54 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 21-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




## అమెరికాను నమ్మలేం

- రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్
- అమెరికా వైరుధ్యపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శ
- ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేయడమే ఇందుకు నిదర్శనమన్న ఇరాన్
- అమెరికాపై నమ్మకం లోపించిందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత అని స్పష్టం

అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన - మిగతా 2 లో

## అమెరికాపై ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్



- ఇరాన్‌కు చెందిన కార్గో నౌకను స్వాధీనం చేసుకున్న అమెరికా
- పాకిస్థాన్‌లో జరగాల్సిన శాంతి చర్చలకు హాజరుకాబోమని ప్రకటన
- అమెరికా చర్యపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక
- రెండు రోజుల్లో ముగియనున్న కాల్పుల విరమణ ఒప్పందం
- ఒప్పందం కుదరకపోతే తీవ్ర పరిణామాలుంటాయని ట్రంప్ వార్నింగ్

కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియడానికి కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్న వేళ అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. అమెరికా తమ కార్గో నౌకను స్వాధీనం చేసుకోవడంతో, పాకిస్థాన్‌లో జరగాల్సిన శాంతి చర్చల్లో పాల్గొనబోమని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ చర్యకు ప్రతీకారం తీర్చుకుంటామని తీవ్రంగా హెచ్చరించడంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో - మిగతా 2 లో

## డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి

# తీరని నష్టం

### కోయంబత్తూరులో సీఎం చంద్రబాబు

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు
- కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్
- మహిళా, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్‌పై ఆగ్రహం
- ఇండియా కూటమి చర్యల వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయని విమర్శ
- గతంలో ప్రగతిశీల రాష్ట్రమైన తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని వ్యాఖ్య
- తెలుగు గంగ తరహాలోనే గంగా-కావేరి నదుల అనుసంధానం జరగాలని ఆకాంక్ష



2లో

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను

## చాలాకాలంగా వేధిస్తున్న సమస్య పవన్‌కు జరిగిన సర్జరీ ఇదే!



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ
- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఎండోస్కోపిక్ విధానంలో చికిత్స
- పది రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన
- చాలా ఏళ్లుగా సైనస్, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం నాడు శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, - మిగతా 2 లో


## జగన్ తీరు పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా ఉంది



- అధికారం, డబ్బుల కోసం జగన్ ఎవరినైనా బలి చేస్తారన్న నిమ్మల
- ఆయనకు చెల్లైనా, తల్లైనా, బాబాయ్ అయినా ఒకటే అని విమర్శ
- ప్రజలు వైసీపీని రాజకీయాలకు దూరంగా పెట్టాలని పిలుపు

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు- మిగతా 2 లో

## తిరుమలలో ఎండల ప్రభావం జర్మన్ షెడ్లు, చలువ పందిళ్లు ఏర్పాటు



- ఈ ఏడాది ఎండలు తీవ్ర ప్రభావం చూపుతాయని అంచనా
- సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సౌకర్యాలు కల్పించేలా టీటీడీ చర్యలు
- చల్లటి పందిళ్లు, షెడ్లు ఏర్పాటు

వేసవి సెలవుల్లో తిరుమలకు భక్తులు కుటుంబంతో కలిసి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఈ నేపథ్యంలో తిరుమలలో వేసవి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సౌకర్యాలు కల్పించేలా - మిగతా 2 లో

# ప్రధాని మోదీ పర్యటన వేళ భారీ అగ్నిప్రమాదం

- రాజస్థాన్ రిఫైనరీలో ఎగిసి పడుతున్న మంటలు..
- బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
- ప్రధాని మోదీ ప్రారంభించడంకు కొన్ని గంటల ముందు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.
- 20 వరకు ఫైరింజన్ లు ఘటన స్థలంకు చేరుకున్నాయి.



2లో

శ్రేయస్ అయ్యర్ ఇంట్లో చాహల్ మాజీ భార్య..వాళ్లిద్దరి రిలేషన్ నిజమేనా? ఆ ఇంట్లో ఏం పని?ప్రధాని మోదీ పర్యటన వేళ భారీ అగ్నిప్రమాదం.. రాజస్థాన్ రిఫైనరీలో ఎగిసి

## సంస్కృతం భారతదేశానికి ఆత్మ



- ప్రజలు ఈ భాష నేర్చుకోవాలి మోహన్ భగవత్
- పుస్తకాలతో కాకుండా సంభాషణ ద్వారా భాష సులువుగా వస్తుందని వ్యాఖ్య
- సంస్కృతంపై ప్రజల దృక్పథంలో మార్పు రావడం సంతోషకరమన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- ఢిల్లీలో సంస్కృత భారతి కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవంలో మోహన్ భగవత్ ప్రసంగం

సంస్కృతం భారతదేశానికి ఆత్మ వంటిదని, దేశ సాంస్కృతిక, నాగరికత కొనసాగింపునకు ఇది అత్యంత కీలకమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఇవాళ ఢిల్లీలో సంస్కృత భారతి కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సంస్కృతాన్ని ఆధునిక - మిగతా 2 లో

# జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు


- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం
- పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం
- 14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం



2లో

జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్

## బీఆర్ఎస్ పార్టీలో చేరగానే, జీవన్ రెడ్డికి కీలక పదవి ఇచ్చిన కేసీఆర్



- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటన
- తెలంగాణ భవిష్యత్తు ప్రయోజనాల కోసం జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడి
- కరీంనగర్ జిల్లా బాధ్యతలు అప్పగిస్తానన్న కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి పార్టీ అధినేత కేసీఆర్ కీలక పదవిని ప్రకటించారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ప్రయోజనాల కోసం - మిగతా 2 లో

## కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ్ రావు గైర్హాజరు

తెర వెనుక కీలక వ్యూహం!



- చాలా రోజుల తర్వాత జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ
- ఈ కీలక సభకు దూరంగా హరీశ్ రావు.. హుటాహుటిన ఢిల్లీకి
- కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయసలహా కోసం పయనం
- ఎమ్మెల్యేల ఫిరాయింపులపైనా న్యాయపరమైన కార్యాచరణకు సన్నాహాలు
- హరీశ్‌తో పాటు వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర కూడా ఢిల్లీకి

చాలా రోజుల విరామం తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత - మిగతా 2 లో

## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు

**మొదటిపేజీ తరువాయి** - భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి" అని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉండి, తన కుటుంబానికి ఎన్నో పదవులు తీసుకున్నారని జీవన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14సార్లు బీఫామ్ ఇస్తే ఇప్పుడు మోసం చేసి వెళ్లిపోయారని విమర్శించారు. ఓడిపోయినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆయనను గౌరవించిందని అన్నారు. ఏడాది పాటు పదవి లేకపోయేసరికి జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెలమీద తన్ని శత్రువు పంచన చేరారని మండిపడ్డారు. ఈ ప్రజాప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు పిలుపునిస్తున్నారో చెప్పాలని నిలదీశారు. ఒక వ్యక్తికి పదవి రాకుంటే ప్రభుత్వం పోవాలా అని మండిపడ్డారు. నేరెళ్లలో ఇసుక లారీలతో తొక్కించినందుకు, వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయాన్ని కూల్చినందుకు, కుటుంబంలో అందరూ ఫామ్ హౌస్ కట్టుకున్నందుకు, పేదలు కట్టుకోవడానికి ఉపయోగపడని బతుకమ్మ చీరలు పంచినందుకు పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలా అని నిలదీశారు. "కేసీఆర్, నీకు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటాను. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో, నేనే తేల్చుకుందాం" అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పోతున్నామని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరగానే, జీవన్ రెడ్డికి కీలక పదవి ఇచ్చిన కేసీఆర్

**మొదటిపేజీ తరువాయి** - ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. రాజకీయాల్లో ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జీవన్ రెడ్డి అన్నారు. భిన్న రాజకీయ వేదికల కారణంగా వేర్వేరుగా పనిచేశామని, వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ తామిద్దరం మంచి స్నేహితులమని తెలిపారు. ఇద్దరం కలిసి ఎంతో పని చేశామని, నాలుగున్నర దశాబ్దాలుగా తాము స్నేహితులమేనని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జీవన్ రెడ్డి తనను కలిసి ఒక బ్రిడ్జి అడిగారని గుర్తు చేసుకున్నారు. ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరితే అన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఆయనకు పదవులు కొత్తకాదని, నికార్సైన వ్యక్తి అని కేసీఆర్ అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దామని ఆయనకు చెప్పానని, ఇక నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యతలు ఆయన భుజాల పైనే పెడతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే జీవన్ రెడ్డికి బ్రహ్మాండమైన పదవి వస్తుందని తెలిపారు. జగిత్యాల యుద్ధం మీ వంతు తెలంగాణ యుద్ధం మా వంతు అన్నారు. ఒకప్పుడు తెలంగాణ భయంకరమైన పరిస్థితుల్లో ఉండేదని, తాము ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ ఏమీ మాట్లాడలేని పరిస్థితి ఉండేదని అన్నారు. అసెంబ్లీలో తెలంగాణ అనే పదాన్ని నిషేధించిన రోజులు ఉండేవని అన్నారు. మన బతుకు, మన భాష, మన ఉద్యోగాల మీద దాడి జరిగేదని అన్నారు. హైదరాబాద్‌లో నిరసన తెలిపేందుకు వస్తే బషీర్‌బాగ్ కాల్పులు జరిపారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తాను బయలుదేరితే అవహేళనలు చేశారని అన్నారు.ం

## కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ్ రావు గైర్హాజరు

**మొదటిపేజీ తరువాయి** - తొలిసారిగా ఆయన ఇవాళ జగిత్యాలలో నిర్వహించనున్న 'బీఆర్ఎస్ ఆశీర్వాద సభ'లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఇందుకోసం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి ఆయన బయలుదేరనున్నారు. అయితే, పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ సభకు కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గైర్హాజరు కావడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ ముఖ్య నేతలంతా జగిత్యాల సభ ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా, హరీశ్ రావు మాత్రం పార్టీ నేతలు బి. వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్రతో కలిసి హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. కేసీఆర్ సభ జరుగుతున్న రోజే ఈ కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం వెనుక బలమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రెండు కీలకమైన న్యాయపరమైన అంశాలపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ పూర్తిచేసిన ధర్మాసనం, ఈ నెల 22న తుది తీర్పును వెలువరించనుంది. ఒకవేళ తీర్పు ప్రతికూలంగా వస్తే వెంటనే సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ముందస్తుగా న్యాయవాదులతో మంతనాలు జరిపేందుకు హరీశ్ రావు బృందం ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో స్పీకర్ తీర్పు అనంతరం చేపట్టాల్సిన న్యాయపరమైన కార్యాచరణపై కూడా ఈ పర్యటనలో చర్చిస్తున్నట్లు సమాచారం. ఓవైపు కేసీఆర్ బహిరంగ సభ ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తుండగా, మరోవైపు కీలక నేతలు న్యాయపోరాటాలకు సిద్ధం కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జగిత్యాల సభను విజయవంతం చేసేందుకు కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు భారీగా జన సమీకరణ చేపట్టారు.ం

## చాలాకాలంగా వేధిస్తున్న సమస్య

**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ముక్కుకు సంబంధించిన 'ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ'ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్య వర్గాలు తెలిపాయి. అయితే, వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. పవన్ చాలా కాలంగా దీర్ఘకాలిక సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. మందులతో తగ్గకపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎండోస్కోప్ ద్వారా నిర్వహించే ఈ సర్జరీలో సైనస్ మార్గాల్లో అడ్డంకులుగా ఉన్న పాలిప్స్‌ను, వాపును తొలగిస్తారు. భవిష్యత్తులో శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ సర్జరీ దోహదపడుతుంది. సర్జరీ అనంతరం వారం రోజుల పాటు బరువులు ఎత్తడం, ముక్కును గట్టిగా చీదడం వంటివి చేయకూడదని వైద్యులు సూచించారు. గత కొన్నేళ్లుగా పవన్ సైనస్, ఆస్తమా, నడుం నొప్పితో పాటు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చాక పని ఒత్తిడి, దీక్షల కారణంగా ఆయన ఆరోగ్యంపై సరైన శ్రద్ధ పెట్టడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2018, 2024 సంవత్సరాల్లో తిరుమలకు నడకమార్గంలో వెళ్లినప్పుడు కూడా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు సర్జరీ జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని పార్టీ శ్రేణులు, అభిమానులు కోరుకుంటున్నారు.ం

## జగన్ తీరు పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా ఉంది



**మొదటిపేజీ తరువాయి** - తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. జగన్ తీరు 'పాము తన గుడ్లను తానే తిన్నట్లు'గా ఉందని అభివర్ణించారు. జగన్ కు అధికార దాహం, ధన దాహం ఎక్కువని... వాటి కోసం కోసం జగన్ ఎవరినైనా బలి చేస్తారని, ఆయనకు తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఒకటేనని ఎద్దేవా చేశారు. జగన్ నడిపిస్తున్నది క్రిమినల్ రాజకీయాలని, వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు. ఇటీవల జరిగిన వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్యపై మంత్రి స్పందిస్తూ.. ఇది జగన్ స్వార్థానికి పరాకాష్ఠ అని ఆరోపించారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి ఈ హత్యకు పాల్పడటం వెనుక తాడేపల్లి ప్యాలెస్ అనుబంధమే కారణమని పేర్కొన్నారు. హింసా రాజకీయాలు చేసేవారికి ఆంధ్రప్రదేశ్‌లో చోటు లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర శ్రేయస్సు కోరి ప్రజలు వైసీపీని రాజకీయంగా దూరం పెట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

# డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

**మొదటిపేజీ తరువాయి** - ఓడించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరులో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ బిల్లులను తీసుకొస్తే, కేవలం సంకుచిత రాజకీయాల కోసం డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వాటిని అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే పార్టీలు మహిళలకు తీరని ద్రోహం చేశాయి. ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాల్సి వచ్చిందో డీఎంకే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ నిర్ణయంతో ఇండియా కూటమి ఓడించింది ఎన్డీఏను కాదు, దేశంలోని మహిళలను. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల ఆకాంక్షలను ఈ పార్టీలు ఎందుకు గుర్తించడం లేదు?" అని ప్రశ్నించారు. మహిళల కోసం తాను చాలా కాలంగా పోరాడుతున్నానని, 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లు అమలు కావాలని ప్రధాని మోదీ భావించారని గుర్తు చేశారు. డీ-లిమిటేషన్ బిల్లు ప్రాముఖ్యతను వివరిస్తూ.. "కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లు వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు గణనీయంగా పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మెరుగయ్యేదని ఆయన వివరించారు. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే డీఎంకే ఎందుకు అడ్డుకుంది? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా? డీఎంకే తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి" అని చంద్రబాబు అన్నారు. 2027 సెన్సస్ ప్రకారం డీ-లిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వ పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ప్రగతిశీల రాష్ట్రంగా ఉన్న తమిళనాడు, ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు తమిళనాడుకు తాగునీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టామని గుర్తుచేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే దేశవ్యాప్తంగా నీటి కొరత తీరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శక విధానాలతో పనిచేయాలని

## అమెరికాను నమ్మలేం..

**మొదటిపేజీ తరువాయి** - రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్ మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. "తదుపరి చర్చల గురించి మేము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత, ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని బాఘేయి అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు కాగా, రేపు (ఏప్రిల్ 21) పాకిస్థాన్ రాజజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో, ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అమెరికాపై ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్



**మొదటిపేజీ తరువాయి** - చెందిన 'టౌస్కా' అనే కార్గో నౌకను అమెరికా నౌకాదళం ఆదివారం అడ్డగించి, స్వాధీనం చేసుకుంది. హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో యూఎస్ఎస్ స్ప్రూయెన్స్ యుద్ధనౌక దాని ఇంజిన్ రూమ్‌పై కాల్పులు జరిపి నిలిపివేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ చర్య "సాయుధ సముద్రపు దొంగతనం" అని అభివర్ణించిన ఇరాన్, దీనికి తగిన బదులు చెబుతామని హెచ్చరించింది. అమెరికా తమపై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తూ, అసాధ్యమైన డిమాండ్లు పెడుతున్నందునే చర్చలకు దూరంగా ఉంటున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. మరోవైపు, ఇరాన్ కాల్పుల విరమణను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ ప్లాంట్, వంతెనను కూల్చివేస్తామని ఆయన సోషల్ మీడియా వేదికగా బెదిరించారు. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్ 22తో ముగియనుంది. ఈ ఒప్పందాన్ని పొడిగించే లక్ష్యంతో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో చర్చలు జరగాల్సి ఉండగా, తాజా పరిణామాలతో అవి నిలిచిపోయాయి. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## సంస్కృతం భారతదేశానికి ఆత్మ..

**మొదటిపేజీ తరువాయి** - సంభాషణా మాధ్యమంగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తోంది. ఈ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ.. "భారతదేశం కేవలం ఒక భౌగోళిక లేదా రాజకీయ అస్తిత్వం కాదు. ఇది ఒక సజీవ సంప్రదాయం. ఈ దేశ ఆలోచనా విధానానికి, జీవన సంస్కృతికి సంస్కృతమే మూలం. అందుకే సంస్కృతం కేవలం భాష కాదు, ఈ దేశపు ఆత్మ" అని వివరించారు. భాషను నేర్చుకునే పద్ధతిపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. "పాఠశాలల్లో శ్లోకాలను బట్టీ పట్టించడం వల్ల చిన్నప్పుడు సంస్కృతం కష్టంగా అనిపించేది. కానీ, ఇంట్లో అదే భాషను సహజంగా మాట్లాడినప్పుడు సులువుగా ఉండేది. ఏ భాషనైనా నేర్చుకోవడానికి పుస్తకాలు కాదు, నిరంతర సంభాషణే అత్యంత సులభమైన, ఉత్తమమైన మార్గం" అని సూచించారు. నిత్యం ఆ భాష మాట్లాడే వారి మధ్య ఉంటూ, వినడం, మాట్లాడటం ద్వారా భాష సులభంగా వస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సంస్కృతంపై మళ్లీ ఆసక్తిని పెంచడంలో సంస్కృత భారతి విజయం సాధించిందని భగవత్ ప్రశంసించారు.

గత 15 ఏళ్లలో సమాజంలో సంస్కృతం పట్ల దృక్పథంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. కొత్త కార్యాలయం ఏర్పాటు సంతోషకరమే అయినప్పటికీ, అది పనికి కారణం కాదని, విస్తరించిన పనికి దక్కిన ఫలితమని ఆయన పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటన వేళ భారీ అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి** - పడుతున్న మంటలు.. రాజస్థాన్ లోని పచ్ మద్రలో ఉన్న హెచ్పీసీఎల్ రిఫైనరీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం రోజు ఈ రిఫైనరీని ప్రధాని మోదీ ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం తీవ్ర కలకలంగా మారింది. రిఫైనరీ యూనిట్ లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. నల్లని పొగతో ఆ ప్రాంతంలో దట్టని పొగలు అలుముకున్నాయి. వెంటనే ఫైర్ సిబ్బంది సమాచారంతో రంగంలో దిగారు. దాదాపు 20 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. దట్టంగా ఎగిసి పడుతున్న మంటలను చూస్తే కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో గాయపడ్డ వారు ఉన్నారా లేదా ప్రాణనష్టమేదైన జరిగిందా అన్న విషయాలు తెలియాల్సి ఉంది. బలోత్రాలోని పచ్‌పద్రలో ఉన్న భారతదేశపు మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ సమీకృత రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (నూజా), రాజస్థాన్ ప్రభుత్వం మధ్య ఒక సంయుక్త సంస్థ.. రాష్ట్రంలో అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, 2013 సెప్టెంబర్ 22న సోనియా గాంధీ ఈ రిఫైనరీకి తొలిసారిగా శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో దీని ప్రాథమిక అంచనా వ్యయం రూ. 37,230 కోట్లు. ప్రభుత్వం మారిన తర్వాత, ప్రధాని మోదీ 2018 జనవరి 16న ఈ ప్రాజెక్టును పునఃప్రారంభించి, వ్యయాన్ని రూ. 43,129 కోట్లకు సవరించారు. ఏప్రిల్ 21న ప్రధాని మోదీ సవరించిన వ్యయాల ప్రకారం రూ. 79, 450 కోట్ల మెగాప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర బలగాలు ఇప్పటికే అక్కడ విధుల్లో ఉన్నారు. ఈ ప్రమాదంకు గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# తిరుమలలో ఎండల ప్రభావం జర్మన్ షెడ్లు, చలువ పందిళ్లు ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి** - టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ ఏడాది ఎండలు మరింత ప్రభావం చూపనున్న నేపథ్యంలో భక్తులకు ఎండతాపం తాకకుండా పందిళ్లు, షెడ్లు ఏర్పాటు చేశారు. ఎస్?ఎస్?డీ, వీఐపీ సిఫార్సు లేఖలపై ఇచ్చే దర్శనాలను రద్దు చేసే ఆలోచన చేస్తున్నారు సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత: వేసవి అంటేనే తిరుమలలో ఓ ప్రత్యేకం. సెలవుల నేపథ్యంలో అధిక సంఖ్యలో దేశం నలమూలల నుంచి భక్తులు వచ్చి తిరుమలేశుడిని దర్శించుకుంటారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఏటా వేసవి సెలవుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ సారి సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎల్?నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు అధిక శాతం ఉంటాయన్న అంచనాలు కూడా ఉన్నాయి. దీంతో భక్తుల కోసం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ ఏడాది విస్తృత ఏర్పాట్లకు చర్యలు తీసుకున్నారు. తిరుమలలో చురుగ్గా సాగుతున్న వేసవి ఏర్పాట్లు- ఎలాంటి టోకెన్లు లేకుండా వచ్చే భక్తులకు నేరుగా శ్రీవారి దర్శనం (జుం దీష్ఘుతీఫ్) టోకెన్లు లేని భక్తులకు నేరుగా శ్రీవారి దర్శనం: వేసవి సెలవులకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం కొన్ని ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేయబోతుంది. తిరుపతిలో జారీ చేసే ఎస్?ఎస్?డీ టోకెన్లను రద్దు చేసే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై భక్తుల నుంచి అభిప్రాయ సేకరణను టీటీడీ సేకరిస్తోంది. 2 నెలలపాటు ఎస్?ఎస్?డీ టోకెన్ల నిలిపివేతకు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై ఇచ్చే దర్శనాలను కూడా రద్దు చేయబోతున్నారు. రూ. 300 ప్రత్యేక దర్శనాలు, చంటి పిల్లలు, వయోవృద్ధుల దర్శనాలు, ఆర్జిత సేవా దర్శనాలను యథావిధిగా కొనసాగించనున్నారు. ఎలాంటి టోకెన్లు లేకుండా వచ్చే భక్తులకు నేరుగా శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. రెండు నెలలపాటు శ్రీవారి సర్వదర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం టీటీడీ అధికారులు భారీగా ఇంజినీరింగ్ పనులు చేపట్టారు. జర్మన్ షెడ్లు- చలువ పందిళ్లు: ఆలయం మొదలు తిరుమల పరిసరాల ప్రాంతాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జర్మన్ షెడ్లు, చలువ పందిళ్లను నిర్మిస్తున్నారు. ఔటర్ రింగులోని పాచికాలవ గంగమ్మ ఆలయం నుంచి బాట గంగమ్మ క్యూలైన్ వరకు జిగ్‌జాగ్ లైన్లతోపాటు షెడ్లను ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిన టీటీడీ అక్కడే భక్తులకు మరుగుదొడ్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసింది. ఆలయం నుంచి లడ్డూ విక్రయశాలలకు వెళ్లే మార్గంలో గ్రీన్ మ్యాట్‌తో కూడిన పందిళు ,, కూల్ పెయింట్లు వేశారు. జర్మన్ షెడ్ల వద్ద సేద తీరుతున్న భక్తులకు జల ప్రసాదం అనే పేరుతో క్యాన్ల ద్వారా శ్రీవారి సేవకులు నీటిని అందిస్తున్నారు. గత సంవత్సరం వేసవిలో 75 రోజులపాటు సిఫార్సు లేఖలను రద్దు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే మే నెలాఖరు వరకు భక్తుల రద్దీ సాధారణంగా కనిపించడంతో తిరిగి వీఐపీ సిఫార్సు లేఖలపై దర్శనాలను అనుమతించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది ఎండ తీవ్రతకు భక్తులు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

# ప్రధాని మోదీ ప్రారంభోత్సవానికి ముందు రోజు.. రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం



జైపూర్: ప్రధాని మోదీ ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఈ రిఫైనరీకి భారీ నష్టం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. (ఖీఱతీవ ా్ =ఘయిుర్ష్ఘుఅ =వటఱఅవతీఎ) రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పచ్‌పద్రలో సుమారు రూ.80,000 కోట్ల వ్యయంతో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సి ఉన్నది. కాగా, సోమవారం ఈ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. 20కు పైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపుచేశారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌తో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా భారత ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో 2013 సెప్టెంబర్ 22న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఈ రిఫైనరీకి తొలిసారి శంకుస్థాపన చేశారు. దీని ప్రాథమిక అంచనా వ్యయం రూ. 37,230 కోట్లు. అయితే కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత 2018 జనవరి 16న ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టును పునఃప్రారంభించారు. ప్రాజెక్ట్ ప్రాథమిక వ్యయాన్ని రూ. 43,129 కోట్లకు పెంచారు. అయితే సుమారు రూ.80,000 కోట్ల వ్యయంతో పూర్తయిన ఈ ప్లాంట్ ద్వారా పాలీప్రొపీలిన్, పాలిథిలిన్, బెంజీన్, టోలుయీన్, బ్యూటాడైన్ వంటి పెట్రోకెమికల్స్ కూడా ఉత్పత్తి చేయనున్నారు. వాటి ఆధారంగా పలు పరిశ్రమలు ఏర్పడే అవకాశం ఉంటుందని అంచనా.

అఖండ భూమి

మంగళవారం 21 - 04 - 2026

## ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో పీఎండీఎస్ కిట్లపై అవగాహన వివిఏలు,ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ





**కిర్లంపూడి, ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో వెలుగుల భాస్కరరావు పొలంలో ప్రకృతి వ్యవసాయంపై ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల సురేష్,మండల వ్యవసాయ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏవో సుధా మాధురి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల సంఖ్యను పెంచే దిశగా వ్యవసాయ సహాయకులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రస్తుతం కోతల కాలం కొనసాగుతున్నందున రైతులకు పీఎండీఎస్ కిట్లపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సమన్వయకర్త శ్రీను పాల్గొని ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన రాజీలేని సూత్రాలు,తొమ్మిది ముఖ్య సూత్రాలను వివరించారు.సభ్యుడు శేషబాబు పీఎండీఎస్ కిట్ల వినియోగంపై అవగాహన కల్పించగా,గంటా గంగబాబు ప్రకృతి వ్యవసాయ నమూనాలను వివరించారు.అదేవిధంగా సీడ్ పెలెటైజేషన్,జీవామృతం తయారీపై సిబ్బందికి ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు.

## నర్సీపట్నంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు నర్సీపట్నంలో అత్యంత వైభవంగా జరిగాయి. గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ఆధ్వర్యంలో స్థానిక అన్న క్యాంటీన్ వద్ద ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు కేక్ కట్ చేసి, పేదలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం స్వయంగా పేదలకు భోజనం వడ్డన చేశారు.. ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి గారు అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్టుకు 76 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించడాన్ని స్పీకర్ కొనియాడారు. కేవలం రూ. 5లకే పేదవాడి ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 269 క్యాంటీన్లను నిర్వహిస్తోందని, త్వరలోనే మరో ఐదు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 2.72 లక్షల మంది ఈ క్యాంటీన్ల ద్వారా భోజన సదుపాయం పొందుతున్నారని, దీని కోసం ప్రభుత్వం రోజుకు రూ. 70 లక్షల వరకు ఖర్చు చేస్తోందని వివరించారు. ప్రజలు కూడా తమ ఇంట్లో జరిగే పుట్టినరోజులు, పెళ్లి రోజులు వంటి వేడుకల సందర్భంగా అన్న క్యాంటీన్లకు విరాళాలు అందించి పేదవాడి కడుపు నింపాలని పిలుపునిచ్చారు.

?అదేవిధంగా తన సతీమణి చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో గత తొమ్మిది ఏళ్లుగా 'అన్నపూర్ణ అక్షయపాత్ర' పేరుతో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు లక్ష మందికి పైగా భోజనం అందించినట్లు స్పీకర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి పద్మావతి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్, ఆయన సతీమణి దివ్యశ్రీ, పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆదిలక్ష్మి, వార్డు ఇన్‌ఛార్జులు మరియు టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాతవరంలో రీ సర్వేపై గ్రామసభ అవగాహన ర్యాలీ

నిర్వహించిన ఆర్ ఐ నాగరాజు

మండల సర్వే సత్యనారాయణ





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్ట్ మండలంలో జరుగుతున్నందున అందులో భాగంగా సోమవారం నాతవరం గ్రామ వార్డు సచివాలయం వద్ద రీ సర్వే గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా నాతవరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ రీ సర్వే గూర్చి నాలుగు దఫాలుగా గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని భూమి హెచ్చుతగ్గులు సరిచేసుకోవడానికి ఇప్పటివరకు ఏ విధమైన భూ రికార్డులు పొందలేని రైతుకు ఇది మంచి అవకాశం అని ప్రతి ఒక్కరూ తమ తమ భూమి యొక్క వివరములతో కూడిన డాక్యుమెంట్లు పట్టాదారు పాస్ పుస్తకములు ఆధార్ కార్డు రిజిస్ట్రేషన్ ద్వారా తగలబడిన భూములకు వాటి డాక్యుమెంట్లను వారసత్వంగా దాఖలు పడిన భూములకు వాటి డాక్యుమెంట్లను గ్రామసభల అనంతరం రీ సర్వేలో వచ్చిన అధికారులకు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ శెట్టి లో వ సీతారామమూర్తి పారుపల్లి దాసు సామర్ల రామారావు అంకం రెడ్డి ఎర్రపాత్రుడు పైల పోతురాజు గుడివాడ వెంకటరమణ సామర్ల రామారావు దాసు తాతబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ వేడుకలు



**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద గల కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారులి అక్షయ తృతీయ అంటే కేవలం బంగారు కోనడం కాదని ఆరోజు ఏదైనా మంచి పనిని చేస్తే అది అక్షయము అవుతున్నది అవుతుంది అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారులి ఉదయం పంచామృత అభిషేకాలను నిర్వహించి అనంతరం సాయి ట్రస్ట్ వారు సమర్పించిన పట్టు వస్త్రాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు



భక్తులులిలలితా సహస్రనామ పారాయణం కనకధార స్తోత్రం లక్ష్మీ అష్టోత్తరం పారాయణం చేశారు.లి అమ్మవారికి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఓడి బియ్యం సమర్పించారు అనంతరం ఒడి బియ్యం జరగని ముగ్గురు మహిళలకు ఒడి బీయాన్ని అందించారు అనంతరం మహా మంగళహారతి నిర్వహించి ప్రసాదాన్ని వినియోగం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ నారాయణ సేవ (అన్నదానం ) కార్యక్రమాన్ని నిర్వహించారు శుభంకరి అమ్మవారి భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అక్షయ తృతీయ రోజు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పుబ్బరాజు విజయకుమార్ లింగాల మల్లికార్జున సద్గురు వలి ఆశ్రమం ప్రతినిధులు సాయి ట్రస్ట్ రాఘవేంద్ర నరేష్ భువన శ్వేత పల్లవి పద్మ సచ్చర్లు పాల్గొన్నారు

# అవిశ్రాంత పోరాట యోధుడు, నిరంతర శ్రామికుడు, నిత్య విద్యార్థి సీఎం నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే బండారు





**ఆలమూరు, ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర అభివృద్ధి కోసమే నిరంతరం తపించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంత కృషి, పట్టుదలను మనందరం ఆదర్శంగా తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేటలో ఉదయం అన్నా క్యాంటీన్లో పేదవారికి అల్పాహారం అందించారు. నారా భువనేశ్వరమ్మ కానుకగా మధ్యాహ్న భోజనం సైతం పేదలంతా స్వీకరించాలని కోరారు. ఆ ఏర్పాట్లను ప్రారంభించారు.అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు.కొత్తపేట ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచారు. కొత్తూరు సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు.కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్లో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం అయన,ఆకుల రామకృష్ణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న కార్యకర్తలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ దురంధరుడు,అంచెలంచెలుగా దేశవ్యాప్తంగా,ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.చంద్రబాబు నాయుడు సారథ్యంలో నాలుగవసారి తాను ఎమ్మెల్యేగా పనిచేస్తూ ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చంద్రబాబు నాయుడు గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందన్నారు. అవిశ్రాంత పోరాట యోధుడిగా, నిరంతర శ్రామికుడిగా, నిత్య విద్యార్థిగా ప్రపంచంలో అన్ని అంశాలపై పట్టు సాధించి,భవిష్యత్తును ముందుగానే ఊహించి రాబోయే తరాలకు మార్గాన్ని ఏర్పాటు చేసే మహోన్నత నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన కొనియాడారు. ముందు చూపుతో రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడని ప్రశంసించారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరమ్మ రూ.76 లక్షలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నా క్యాంటీన్లకు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల పట్ల ఆ కుటుంబానికి ఉన్న ప్రేమ,శ్రద్ధ దీన్నిబట్టి అర్థమవుతుందన్నారు.తెలుగుదేశం పార్టీ పుట్టుక అధికారం కోసం, ఆడంబరాల కోసం,పెత్తనం కోసం జరగలేదన్నారు. పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. పేద ప్రజల సేవలో తరిస్తున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అని నినదించిన మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 44 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా, అధికారంలో ఉన్నా, లేకపోయినా పెద్ద ఎత్తున పేద ప్రజల కోసమే పనిచేస్తూ ఉందన్నారు. అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు నాడు సైతం సేవా కార్యక్రమాలే పరమావధిగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం పునాది వేశారని, అయితే 2019లో కూడా అది కొనసాగి ఉంటే ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. మధ్యలో ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ ఒక విధ్వంసకర పాలన జరిగిందన్నారు. ఆ ఐదేళ్లలో అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు. వైకాపా పాలన అనే చేదు అనుభవం, ఆ ఐదేళ్ల అరాచక పాలన ఇక తిరిగి రాదన్నారు. విధ్వంసకర పాలనను ప్రజలు ఇక ఎన్నటికీ కోరుకోరన్నారు. విధ్వంసకారుల్ని అరాచక వాదుల్ని మరలా, మరలా ప్రజలు కోరుకునే పరిస్థితి లేదన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం 2029లో సైతం ఘన విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకుని, ప్రజల అభివృద్ధి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకెళ్తుందనడంలో ఏ విధమైన సందేహం లేదన్నారు. చంద్రబాబు నాయుడు జీవితమే ఒక ఆదర్శంగా, సందేశంగా తీసుకుని అందరూ తమ జీవితాల్లో ముందుకు వెళ్లాలన్నారు. ఆయన అనేక అవమానాలు పొందారని, వాటన్నిటిని అధిగమించి, ప్రజాభిమానం పొందారని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, కోట్లాది రూపాయల పెట్టుబడులు తెచ్చి నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళుతున్నారన్నారు. ఆయన బాటలో మనమంతా మన రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.జె.పి ప్రభుత్వం డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది, ఈశన్యా రాష్ట్రాలకు అన్యాయం చేస్తుంది...!! సి.పి.ఎం,పార్టీ

పార్లమెంట్లో రెండు బిర్లు ఒకేసారి పెట్టడం మహిళలకు ద్రోహం చేయడం తప్ప..? ఏమీ లేదు....!!

రాష్ట్రంలోని టి.డి.పి,జనసేన,వై.సి.పి పార్టీలు బిల్లుకు సపోర్ట్ చేయడం విచారకరం...!!

కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే డీల్మిటేషన్ అన్ని రాష్ట్రాలలో ఇప్పుడు ఉన్న సీట్ల కంటే 50% పెంచి అమలు చేయాలి...!!

ఎన్డీఏ ప్రభుత్వం మిత్రపక్షాలు,వామపక్షాలు పార్టీలతో సలహాలు,సూచనలు,చర్చించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం బాధాకరం...!!

కేంద్ర ప్రభుత్వం మహిళలకు 30% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి...!!

సి.పి.ఎం,జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరావు, సి.పి.ఎం,నాయకులు టి.గోపాలకృష్ణ డిమాండ్...!!





**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూర్ పట్టణంలో డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది,ఈశాన్య రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు ఆరోపించారు.సోమవారం నందికొట్కూరు సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో సి.పి.ఎం నాయకులు టి.గోపాలకృష్ణతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 2023 లో ఆమోదించబడిన మహిళా రిజర్వేషన్ బిల్లు 2024 ఎన్నికల్లో అమలు చేసే అవకాశం ఉన్నప్పటికీ కాలయాపన చేసి నేడు రాజకీయ లబ్ధి కోసం డీలిమిటేషన్ ద్వారా పార్లమెంటులో రెండు బిల్లులను ఒకేసారి పెట్టడం మహిళలను ద్రోహం చేయడం తప్ప మరొక కాదన్నారు,ఆంధ్ర రాష్ట్రానికి డీలిమిటేషన్ వల్ల అనేక సీట్లు కోల్పోతామని తెలిసినప్పటికీ రాష్ట్రంలోని టి.డి.పి,వై.సి.పి,జనసేన,పార్టీలు బిల్లుకు సపోర్ట్ చేయడం విచారకరమన్నారు.ఎన్డీఏ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే డీలిమిటేషన్ అన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు ఉన్న సీట్ల ఆధారంగా 50%శాతం పెంచి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్డీఏ మిత్ర పక్షాలతో చర్చించకుండానే, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడకుండా,రాజకీయ పార్టీల యొక్క సలహాలను సూచనలను తీసుకోకుండా మోడీ,అమిత్ షా ఆలోచన విధానంతో బిజెపి రాజకీయ లబ్ధి కోసం డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని వారు ఆరోపించారు.నేడు బెంగాల్,తమిళనాడు,కేరళ తదిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం రాజకీయ లబ్ధి కోసం తప్ప మరోటి కాదన్నారు.బి.జె.పికి మహిళలపై చిత్తశుద్ధి ఉంటే మహిళలకు 33% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# విజనరీ లీడర్,ప్రజల హృదయాల్లో నిలిచిన అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు...!! ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని

ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు...!!

విజనరీ లీడర్,ముఖ్యమంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు....!!

హైటెక్ సిటీ సృష్టికర్త...ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు...!!

సంక్షేమ వారధి ముఖ్యమంత్రి...నారా.చంద్రబాబు నాయుడు....!!

అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించిన లెజెండ్...!! నారా.చంద్రబాబు నాయుడు....!!





**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినం సందర్భంగా కర్నూలు పట్టణంలోని,జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ.ఈ.డబ్ల్యు.సి.ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ ఉన్యాయవాది జి.నాగముని ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ నాయకులతో కలిసి అభిమానుల సమక్షంలో నారా.చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ చేసి,ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మాట్లాడుతూ సంక్షోభంలో కూడా అవకాశాలు సృష్టించుకోవడం అంటే ఏమిటో చూపించిన నాయకుడు నారా.చంద్రబాబు నాయుడు నని అన్నారు.ఆయన ముందుచూపుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ నిర్మాణం చేసి అభివృద్ధికి కొత్త దిశ చూపించారని పేర్కొన్నారు.గత పాలకుల విధానాల వల్ల రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను ప్రస్తావిస్తూ,నేడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని భారత ప్రభుత్వం ద్వారా చట్టబద్ధత కల్పించిన నాయకుడు నారా.చంద్రబాబు నాయుడు గారేనని తెలిపారు.రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం,పరిశ్రమలను తీసుకురావడం తద్వారా రాష్ట్ర యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు.రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని పాలిస్తూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలకు ఎక్కడ లోటురాకుండా అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక 76 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని,భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## తుగ్గలి లో సీఎం నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**తుగ్గలి ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నవ్యాంధ్ర రూపశిల్పి, అమరావతి రాజధాని సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక రాములు దేవాలయం వద్ద ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు గారి అలుపెరగని కృషిని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన బ్రాండ్ అంబాసిడర్‌లా నిలిచారని, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం నుంచి అమరావతి రాజధాని ఆవిష్కరణ వరకు ఆయన తీసుకున్న ప్రతి అడుగు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జరిగిందన్నారు. దేశ రాజకీయాల్లోనే అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడిగా సంక్షేమం మరియు అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తూ ఎన్నో రికార్డులు సృష్టించారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.

## గోపాలమిత్ర సమస్యలపై వినతి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లాలో పశువర్ధక శాఖలో అన్ని మండలాల్లో గత 25 సంవత్సరాల గా రైతులకు సేవలు చేస్తూ గోపాల మిత్రులు చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ గడుపుతున్నామని గత ప్రభుత్వ నిర్ణయాలు వలన మేము పూర్తిగా జీవనోపాధి కోల్పోయామని కూటమి ప్రభుత్వం గోపాల మిత్రులకు వారి సమస్యలను పరిష్కరించుటకుగాను ఉద్యోగ భద్రత మరియు జీతం పెంపునకు హామీ ఇచ్చి ప్రభుత్వం మేనిఫెస్టో మా సమస్యల పరిష్కరించుటకుగాను త్వరితగతిన చర్యలు తీసుకొని గోపాల మిత్రులను ఆదుకోవాలని వినతిపత్రంలో తెలియజేసినారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా కిసాన్ మోర్చా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ గొంప సత్యనారాయణ గోపాలమిత్ర అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్డిఎక్స్ అప్పారావు సెక్రటరీ ఆర్ పి నాయుడు కమిటీ సభ్యులు గోపాలమిత్రలు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్య మంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు....!!

పేదల పట్ల చంద్రబాబుకు మమకారం....!!


ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనం ప్రారంభించిన ఎమ్మెల్యే.గిత్త....!!

పేద ప్రజల కోసం అన్న క్యాంటీన్ ఒక వరం....!!

బడుగు బలహీన వర్గాల కోసం అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన టి.డి.పి కూటమి ప్రభుత్వం....!!

ముఖ్య మంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్....!!

సుమారు 269 అన్న క్యాంటీన్లో సోమవారం ఉచితంగా పంపిణీ....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు నందికొట్కూరు పట్టణంలో ఘనంగా జరిగినవి. పేదల పట్ల ముఖ్య మంత్రి నారా.చంద్రబాబు నాయుడుకి మమకారం ఎక్కువ అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లో పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చేతులు మీదుగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా సీ.ఎం సతీమణి నారా.భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచిత భోజనం అందించేందుకు విరాళం అందించారు.ఆ నిధులతో రాష్ట్రంలోని సుమారు 269 ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లలో సోమవారం ఒక్కరోజు పూర్తిగా ఉచిత భోజనం పంపిణీ చేశారు.సాధారణంగా ఐదు రూపాయలకు లభించే ఈ భోజనం,ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు76 వ జన్మదినోత్సవం సందర్భంగా ఉచితంగా అందించడం విశేషంగా నిలిచింది.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని భువనేశ్వరి తెలిపారు.పేదల పట్ల చంద్రబాబుకు ఉన్న అనురాగానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పేర్కొన్నారు.ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లు పేదలకు తల్లిలా అండగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.చంద్రబాబు సంక్షేమ పాలనలో పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు అవుతున్నాయని,ఆయన జన్మదినాన్ని ఈ విధంగా సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో సార్థకమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.టీ.డీ.పీ శ్రేణులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశాయి.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టి.డి.పి మండల కన్వీనర్ మండ్రా.సురేంద్ర నాథ్ రెడ్డి,యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్,మూడియాల. వెంకటేశ్వర్లు,టి.డి.పి పట్టణ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,లాయర్ జాకీర్ హుస్సేన్,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రబ్బాని,సింగిల్ విండో చైర్మన్ ముత్తు జావలి,యూనిటీ ఇన్చార్జీలు,క్లస్టర్ ఇంచార్జీలు,మాజీ కౌన్సిలర్లు,టి.డి.పి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జరిగిన సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు చేసిన కృషి మరవరానిది

ఎస్టి కమిషన్ సభ్యులు పి వెంకటప్ప, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి.



**తుగ్గలి ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** మండలం పరిధిలోనే రాతన గ్రామంలోనే ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారము ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు పి .వెంకటప్ప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు పి. వెంకటపతి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే స్థానిక మాజీ సర్పంచ్ మనోహర్ చౌదరి, ట్రైబల్ స్టూడెంట్ రిలేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు, గిరిజన నాయకులు కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. గిరిజన బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టి కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, రాష్ట్ర ప్రభుత్వ సలహా మండలి సభ్యులు వెంకటపతి లు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు గిరిజన విద్యాభివృద్ధికి చేసిన సేవలు అపారమని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. సీఎం నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా ఆయన నాయకత్వానికి ప్రశంసలు లభిస్తున్నాయని ఇటీవల ప్రధాని అభినందనలు తెలియజేసిన సందర్భాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామరాజు,సుగాలి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుండాల నాయక్,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు అంజి నాయక్, గంగ, ఈశ్వరయ్య, రామయ్య, ఉద్దర అప్ప తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటిగూడెంలో వెంకటేశ్వర టీ హౌస్, ఫ్యాన్సీ షాప్ ను ప్రారంభించిన డాక్టర్ చల్లా





**ఆలమూరు,ఏప్రియల్ 20(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు పసుపులేటిగూడెం లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర టీ హౌస్ మరియు ఫ్యాన్సీ షాప్ ను సేవా వ్రతులు,ప్రముఖ పారిశ్రామికవేత్త,జాతీయ అవార్డు గ్రహీత రాష్ట్ర కాపు సంఘం ట్రెజరర్, జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు క్రమంగా పెద్ద స్థాయికి ఎదిగి కుటుంబ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యాపారంలో నిజాయితీ, నాణ్యత, వినియోగదారులకు మంచి సేవ ఉంటే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని సూచించారు.వెంకటేశ్వర టీ హౌస్ మరియు ఫ్యాన్సీ షాప్ గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తూ మంచి ఆదరణ పొందాలని, వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలు కూడా కొత్త దుకాణం ప్రారంభం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ యజమానులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, చల్లా భూషణం, చల్లా సుధీర్ కుమార్,ఎలుగుబంట్ల సాయిబాబు,ఎలుగుబంట్ల బ్బూరయ్య,సామంతుల నాని,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,శ్రీపతి వీర్రాజు,వెత్సా శ్రీనివాసు,రావూరి శివ,నార్గని సెంథిల్ కుమార్,గుబ్బల ప్రసాద్, కాపు సంఘం మండల ప్రెసిడెంట్ గొర్రిపూడి పెద్ద కాపు,చల్లా సత్తిబాబు,వెత్సా రాము,వెత్సా నానాజీ,పొగుడు బాబు,రేళంగి పెద్ద,నాగు,తాకాసి తాతారావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఏలేశ్వరం అన్నా క్యాంటీన్లో ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

నియోజకవర్గంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే సత్యప్రభ

అన్నవరం తొలి పావంచా వద్ద ప్రత్యేక పూజలు

**ఏలేశ్వరం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఏలేశ్వరం పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద స్థానిక నాయకులతో కలిసి అన్నదానం చేపట్టి,వృద్ధులు,మహిళలు,కార్మికులతో మమేకమయ్యారు.అనంతరం ప్రజలతో కలిసి భోజనం చేసి,ఆహారం నాణ్యతపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా విజనరీ చంద్రబాబు 76వ జన్మదినం సందర్భంగా ఆధ్యాత్మిక,సేవా కార్యక్రమాలు నిర్వహించామని,అన్నవరం తొలి పావంచా వద్ద ప్రత్యేక పూజలు,పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రజల తరపున ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్లలో ఉచిత ఆహారం కోసం భువనేశ్వరి రూ.76 లక్షలు అందించారని చెప్పారు.ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,ఏలేశ్వరం రూరల్ మరియు టౌన్ పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మూది నారాయణ స్వామి,యువ నాయకులు బొదిరెడ్డి గోపి,పసల సూరిబాబు,బ్యాంకు రాజు,బస్వా మహాలక్ష్మిప్రసాద్,మైరాల కనకారావు,వాగు రాజేష్,జిగటాపు సూరిబాబు,పలివెల శ్రీనివాస్,ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,మామిడి లలిత తదితరులు పాల్గొన్నారు.








# జగ్గంపేటలో కోలాహలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్.

పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి మెగా రక్తదాన శిబిరం లో 410 మంది రక్తదానం చేశారు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రాజకీయానికే రాజసం తెచ్చిన రాజకీయ రారాజు చంద్రబాబు నాయుడని అభివృద్ధి అంటే ఏమిటో ఎలా ఉంటుందో చేసి చూపించిన పరిపాలన చానిక్యుడు చంద్రబాబు నాయుడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 76 కేజీల భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అనంతరం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 410 మంది ఎన్టీఆర్ ట్రస్ట్ కు రక్తదానం చేశారు. వారందరికీ ఎన్టీఆర్ ట్రస్ట్ సర్టిఫికెట్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సర్టిఫికెట్స్ అందజేసి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లోనూ, జగ్గంపేట అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలోనూ అన్నదానం నిర్వహించి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించిన జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1950 ఇదే రోజున రాష్ట్రానికి ఒక ధ్రువ తారగా జన్మించిన ఆయన రాష్ట్ర ప్రజల కోసం 76 ఏళ్ల యువకుడిగా పనిచేస్తున్నారని ఆయన పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, పలు సేవా కార్యక్రమాలు చేశామని నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడిన నాయకుడు చంద్రబాబు అని ఆయన 76వ జన్మదినం పురస్కరించిన 76 రకాల స్వీట్స్ రాష్ట్రం లోని ప్రజా ప్రతినిధులకు ముఖ్యమైన నాయకులకు, అధికారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ రాష్ట్రం కోసం రాష్ట్ర రాజధాని అమరావతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి చంద్రబాబు అని ఆయన మరెన్నో పుట్టినరోజులు చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో రక్తదాతలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించిన

సూపర్వైజర్ కే విజయ్ కుమారి




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం చిన్న జగ్గంపేట పి ఎన్ డి పాలెం అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం తల్లులను సమావేశపరిచి వారి పిల్లలను ఉద్దేశించి డిజిటల్ అవగాహన మరియు తల్లుల వాట్సఅప్ గ్రూప్ యాక్టివేషన్ పోషణ మెసేజ్ ద్వారా మెసేజ్ ను షేర్ చేయడం పై అవగాహన కల్పించడం జరిగినది సూపర్వైజర్ కే విజయ కుమారి ఆధ్వర్యంలో ఈ డిజిటల్ పరికరాలు పిల్లలకు ఈసీసీఈ లో ఏ విధంగా ఉపయోగించబడుతున్నాయి అలాగే తల్లులకు వాట్సప్ గ్రూపుల ద్వారా వాట్సాప్ మెసేజ్ ల రాష్ట్ర అధికారులు నుండి మన జిల్లా అధికారుల నుండి ప్రాజెక్టుకు ప్రాజెక్టు నుండి అంగన్వాడి వర్కర్ కు అంగన్వాడి వర్కర్ నుండి తల్లులకు ఎం ఎల్ ఎం వీడియోలు ద్వారా మెసేజ్ ఎంతవరకు ఉపయోగించబడుతున్నాయి ఆ మెసేజ్ ద్వారా తల్లులు వారి పిల్లల యొక్క సమగ్ర అభివృద్ధికి ఇంటి వద్దనే వీడియోలను సహకారంతో ఈసీసీఈ కార్యక్రమాలన్నీ పిల్లలకు నేర్పించుటకు ఎంతవరకు దోహత పడుతున్నాయి అనేది చర్చించి అవగాహన కల్పించడమైనది ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ పై అనుచితి వాక్యాలు సరికాదు



పవన్ కళ్యాణ్ కి క్షమాపణ చెప్పాలి

జనసేన యువ నాయకులు చక్కరాజు

**ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** అంబర్‌పేట శ్రీనివాస్ యాదవ్ గారు మొన్నటిదాకా పవన్ కళ్యాణ్ గారి నీడలో బతికి, పార్టీలో గౌరవం పొంది కేవలం ఎమ్మెల్యే టికెట్ రాలేదన్న ఏకైక స్వార్థంతో మా నాయకుడిపై విషం చిమ్మడం మీ సంస్కారహీనతకు నిదర్శనం అని పవన్ కళ్యాణ్ పై అని చేతులు వాక్యాలు మానుకొని పవన్ కళ్యాణ్ కి క్షమాపణ చెప్పాలి అని తుగ్గలి మండల జనసేన యువనాయకులు చక్కరాజు అన్నారు . రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ, ఇలాంటి నీచమైన వ్యక్తిగత దూషణలు చేస్తే జనసైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రామచంద్ర యాదవ్ గారు బీసీల హక్కుల కోసం దీక్ష చేస్తుంటే, ఆపవిత్రమైన వేదికను మీ వ్యక్తిగత కక్ష తీర్చుకోవడానికి వాడుకోవడం ఎంతవరకు సమంజసం? బీసీల సమస్యల కంటే మీకు పవన్ కళ్యాణ్ గారిని తిట్టడమే ముఖ్యం అయిపోయిందా? పక్కనే ఉండి వెన్నుపోటు పొడిచే నీలాంటి అవకాశవాదుల మాటలను ప్రజలు ఎప్పటికీ నమ్మరు. పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే స్థాయి, అర్హత మీకు లేవు! మరోసారి పవన్ కళ్యాణ్ గారి గురించి లేదా జనసేన పార్టీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే, జనసైనికులు మీకు ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు.

# ఘనంగా టీడీపీ అధినేత జన్మదిన వేడుకలు



**జి.మాడుగుల ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల ఎం.పీ.పీ.చాంబర్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు గారి అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 76వ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు గారి చిత్రపటం వద్ద కేకును కట్ చేసి వక్తలు మాట్లాడుతూ,చంద్రబాబు నాయుడు గారు తన రాజకీయ జీవితంలో ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ నవ యువకుడిలా ఎన్ని అపనిందలు ప్రతిపక్షాలు చేసిన వాటిని పట్టించుకోకుండా రాష్ట్ర శ్రేయస్సు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తలుస్తూ పయనిస్తూ ఉన్నారని వారి సేవలు పార్టీకి ప్రజలకు ఎల్లవేళలా ఉండేలా దీర్ఘాయుష్షును ఆ భగవంతుడు ఇవ్వాలని అందరూ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్. చిట్టిబాబు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి. శాంతి కుమారి, జి. మాడుగుల పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. నాగబ్బాయి, సీనియర్ నాయకులు పి.భీమ్ బాబు, ఎల్.బాలయ్య దొర, ఎం. నారాయణ రాజు, ఎల్. రామకృష్ణ వి.కృష్ణమూర్తి నాయుడు, చిట్టిబాబు, ఆర్. కొండబాబు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రభంజనం



**జగ్గంపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** డా. బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు 2025 26 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థినులు ప్రభంజనం సృష్టించినారు 57 మంది పరీక్షలకు హాజరు కాగా 53 మంది పాసైనారు ఎంపీసీ మరియు బైపీసీ గ్రూపుల్లో ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించామని ప్రిన్సిపల్ డాక్టర్ జీ వీ లలిత కుమారి తెలియజేశారు ద్వితీయ సంవత్సరంలో పదిమంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని మరియు మొదటి సంవత్సరం 8 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించి గురుకుల ప్రతిభ విజయ కేతనాన్ని ఎగురవేశారని హర్షం వ్యక్తం చేశారు. యు రష్మీ 958 సీనియర్ బైపిసి కాలేజ్ ఫస్ట్ వై మానస 947 సీనియర్ బైపీసీ కాలేజ్ సెకండ్ సీనియర్ ఎంపీసీ 940 కాలేజ్ థర్డ్ స్థానాలను కైవసం చేసుకున్నారు అదే విధంగా సీనియర్ బైపీసీలో జే అరుణ 922 ఆర్ నవ్యశ్రీ 919, వి . రామ నీరజ 915, కె శ్రీలత 906 కె నాగదేవి 904 కె సువర్ణరత్నం 902 అదేవిధంగా జూనియర్ ఎంపీసీ జూనియర్ బైపీసీలలో కూడా విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు జూనియర్ ఇంటర్ విద్యార్థిని లు ఎంపీసీ 446 ఎం జెరూస 49 జూనియర్ ఎంపీసీ ఎస్ అపర్ణ 429 జూనియర్ బైపీసీ ఎస్ నాగ ప్రసన్న జూనియర్ బైపిసి 427 ఎం పెరిసీ సోనా 424 జూనియర్ బైపీసీ కే మానస 414 జూనియర్ బైపిసి డి మీరాజాస్మిన్ 411 జూనియర్ బైపీసీ కె నవ్య శ్రీ 43 జూనియర్ బైపిసి మార్కులు కైవసం చేసుకున్నారు ఈ ఫలితాలకు అత్యంత కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయినిలు అభినందనలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రిచంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన పలివెల జగదీష్ నాయుడు అభినందించిన జ్యోతుల నెహ్రూ, నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నవ్యాంధ్ర నిర్మాణ రథసారథి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76 పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేటలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించడమే కాకుండా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో జగ్గంపేట టౌన్ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు పలివెల యేసు రాజు కుమారుడు పలివెల జగదీష్ నాయుడు రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించగా, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి సర్టిఫికెట్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ప్రశంసా పత్రం అందించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జగదీష్ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు నడిపిస్తున్న విజినరీ నాయకుడు చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రక్తదానం చేశానని ఆయన ఇంకా ఎన్నో సంవత్సరాలు పుట్టినరోజు జరుపుకోవడమే కాకుండా రాష్ట్రాన్ని మళ్లీమళ్లీ ముఖ్యమంత్రిగా ఆయనే రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## ఖరీఫ్‌కు సిద్ధం కావాలి,నాణ్యమైన విత్తనాలే సరఫరా చేయాలి

డీలర్లకు ఏవో జోకా అమృత హెచ్చరిక

అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడులో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏడిఏ జి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్‌కు రైతులకు కేవలం నాణ్యమైన విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉంచాలని డీలర్లకు స్పష్టంగా ఆదేశించారు.ఎరువులు అధిక ధరలకు విక్రయించినట్లయితే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,నాణ్యమైన ఎరువులు,పురుగుమందులు మాత్రమే విక్రయించాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించాలని,ఎరువులు ఓ ఫారమ్స్ పూర్తి చేసిన తరువాతే రైతులకు విక్రయించాలనే విషయాన్ని కూడా స్పష్టం చేశారు.

## బొదిరెడ్డి గోపి,నారాయణ స్వామి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఏలేశ్వరం టీడీపీ కార్యాలయంలో అంబరాన్నింటిన సంబరాలు



**ఏలేశ్వరం, ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణ టిడిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు.పట్టణ టిడిపి అధ్యక్షులు మూది నారాయణస్వామి, బొద్దిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా "హ్యాపీ బర్త్‌డే సీఎం సార్" అంటూ నినాదాలతో కార్యాలయ పరిసరాలు మార్మోగాయి.స్ఫూర్తిదాత,విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వాగు రాజేష్,ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్నా, పెంద్ర శ్రీను,కోట్ల కృష్ణ,మామిడి లలిత,రుచి రమేష్,సామంతుల గోపి, పతివాడ అఖిలేష్,గట్టెం పెదకాపు, కరోతు గాంధీ,బస్వా ప్రసాద్,నీలి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో సమస్యల పరిష్కారం కోసం 7దరఖాస్తులు స్వీకరణ

మండల అభివృద్ధి అధికారి జేవిడి ప్రసాద్



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** దీర్ఘకాలికంగా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 7 దరఖాస్తులు అందినట్టు గ్రీవెన్స్ అధికార్లు ఎంపీడీవో జీవిడి ప్రసాద్, తహసీల్దార్ మురళీబాబు లు తెలిపారు.ఈ మేరకు కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమానికి రేషన్ కార్డు కావాలని, పట్టాదారు పాసుపుస్తకాలు, భూమి సర్వే, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూమి కోసం, మరో పట్టా సబ్ డివిజన్ కోరుతూ, మరో 2 మ్యుటేషన్ చేయుటకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించినట్టు తహసీల్దార్ మురళీబాబు, ఎంపీడీవో ప్రసాద్ లు తెలిపారు. వీటిని పరిశీలించిన అనంతరం తమ పరిధిలో ఉన్న వాటిని త్వరితంగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని, తదుపరి వాటిపై విచారణ చేసి అవసరమైతే పై అధికార్లు దృష్టికి తెలిపి వాటిని పరిష్కారం అయ్యేటట్టు కృషి చేస్తామని తెలిపారు.ఈ పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమానికి మండల ఇంజినీరింగ్ అధికార్లు సి హెచ్ రామకృష్ణ, సాయి కృష్ణ, పి ఆర్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికార్లు తో పాటు జిసిసి, విద్యా, వైద్యం, వ్యవసాయ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆలమూరు పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా జి యేసు రత్నం



**ఆలమూరు,ఏప్రియల్ 20(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా జి యేసు రత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ క్యాబినెట్ నాయకులు ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన డా. యు సుందర విజయం మందిరములో కొత్తపేట రీజియన్ చైర్మన్ ఎం జాన్ బాబు ఆధ్వర్యంలో మండల గౌరవ అధ్యక్షులు కె ఎలీషా రాజ్ పర్యవేక్షణలో ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని వై. చినబాబు ప్రార్థనతో ప్రారంభించగా ముఖ్య వర్తమానికులుగా జిల్లా జనరల్ సెక్రెటరీ డా. సిహెచ్ ధనరాజ్ సేవకులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన కార్యవర్గ మండల అధ్యక్షునిగా జి యేసు రత్నం, సెక్రటరీగా ఆర్ జీవన్ జాయ్, జాయింట్ సెక్రటరీగా ఎల్ వి ప్రసాద్, ట్రెజరరీగా వి శ్యామ్ మహిమ కుమార్, ఉపాధ్యక్షులుగా అహరోన్ పిన్నితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం క్యాబినెట్ నాయకులు బిషప్ యు.సుందర్ విజయం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వారిని క్యాబినెట్ జిల్లా రీజియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే గత కార్యవర్గాన్ని, నూతనంగా ఎన్నికై కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ నాయకులు జిల్లా అడ్వైజర్స్, మండల గౌరవ ముఖ్య సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం స్వాగత కమాన్ కు భూమి పూజ

-ఆకుల పెద్ద లింగవ్వ జ్ఞాపకార్థం..

-భూమి పూజ చేసిన చైర్పర్సన్ గోనే లహరి రఘు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 35వ వార్డులో మున్నూరు కాపు సంగం స్వాగత కమాన్ కు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ గోనే లహరి రఘు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ స్వాగతం కమాన్ కీర్తిశేషులు శ్రీమతి ఆకుల పెద్ద లింగవ్వ జ్ఞాపకార్థం కోసం మనుమలు సర్వసమాజ్ మాజీ అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల రాజు, ఎన్ఆర్ఐ ఆకుల రాజేష్ ల దాతల సహాయంతో నిర్మాణం చేస్తున్నారు. అనంతరం చైర్పర్సన్ గోనె లహరి రఘు, కౌన్సిలర్ కు, దాతలకు మున్నూరు కాపు పెద్దలు శాలువాతో సన్మానించారు. ఆకుల రాజు రాజేష్ లకు మున్నూరు కాపు పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సడక్ వినోద్, బోడ మీది రాణి సుమన్, కలిగోట గంగాధర్, కార్యవర్గ సభ్యులు నవీన్, నరసయ్య, రవీందర్, రాజన్న, మున్నూరు కాపు పెద్దలు పాల్గొన్నారు.

## రాములు మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



సిపిఎం ఆధ్వర్యంలో నివాళులు...

**భువనగిరి ఏప్రిల్ 20. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా ఉద్యమాలలో పాల్గొంటూ, ప్రజలను చైతన్యవంతం చేస్తూ, గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన బండి రాములు మరణం ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బొమ్మాయిపల్లి మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ భువనగిరి డివిజన్ మాజీ నాయకులు బండి రాములు మరణించిన విషయం తెలుసుకున్న ఆయన పార్టీ నాయకులతో కలిసి రాములు పార్థివ దేహంపై పూలమాలలు వేసి, పార్టీ జెండాను కప్పి, నివాళులు అర్పించారు. అనంతరం రాములు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు ప్రజా పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమ, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ జిట్టా భాస్కర్ రెడ్డి, వడాయి గూడెం మాజీ సర్పంచ్ రాసాల నరసింహ, రాములు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి కుటుంబ సభ్యులు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 20.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో సోమవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వారికి వేదాశిర్వచనం అందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

రాష్ట్ర ఇళ్ల శాఖామంత్రి కొలుసు పార్థసారథి.

నిత్య కృషివలుడు అలుపెరగని పోరాట యోధుడు,

ప్రజల మనిషి అభివృద్ధి ప్రదాత సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి, సంపద సృష్టికర్త,





**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. రేపల్లె ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేపల్లెలో రాష్ట్ర ఇళ్ల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగానే శివప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు నాయకుల అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిత్య కృషివలుడు, అలుపెరగని పోరాట యోధుడు,సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి, సంపద సృష్టికర్త. తెలుగు ప్రజల నమ్మకం, జనం మెచ్చిన నాయకుడని మన ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు సంక్షోభంలో కూడా అవకాశాలు సృష్టించుకోవడం అంటే ఏమిటో చూపించిన నాయకుడని అభివృద్ధికి కొత్త దిశ చూపించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఏకైక రాజధాని అమరావతి అని భారత ప్రభుత్వం ద్వారా చట్టబద్ధత కల్పించిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు ఈ సందర్భంగా చంద్రబాబు 76వ జన్మదినం సందర్భంగా అన్నా క్యాంటీన్లకు సీఎం సతీమణి నారా భువనేశ్వరి 76 లక్షలు విరాళంగా అందించారు, రేపల్లెలో అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు ఉచితంగా భోజనం అందించి అనంతరం భోజనం చేసిన రాష్ట్ర ఇళ్ల శాఖామంత్రి మంత్రి పార్థసారథి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు శ్రీ అనగాని శివప్రసాద్. చెరుకుపల్లి మండల అధ్యక్షుడు తాత ఏడుకొండలు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు





**యాదగిరిగుట్ట ఏప్రిల్ 20. (అఖండభూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి రేగు బాల నరసయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండ కింద కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. యాదాద్రి ఆలయంలో నారా చంద్రబాబు నాయుడు పేరున ప్రత్యేక అర్చన, ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించిన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె ఆవరణలో పార్టీ నాయకులతో కలిసి, ఆయన కేక్ కట్ చేసి, మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు తీసుకువచ్చిన గొప్ప ముందు చూపు గల రాజకీయ నాయకులలో చంద్రబాబు నాయుడు అగ్రస్థానంలో ఉంటారని చెప్పారు. ఆయన ముందుచూపుతోటే నేడు ఉమ్మడి రాష్ట్రాలలో ఐటీరంగం ముందుకు దూసుకుపోతున్నదని చెప్పారు. ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు నాయుడు చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. దేశ అత్యున్నత పదవి అయిన ప్రధానమంత్రి పదవిని సైతం తెలుగు రాష్ట్రాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తిరస్కరించిన నాయకులు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో తెలుగు రాష్ట్రాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ నాయకులు, తుర్కపల్లి మండల అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, కార్యదర్శి కళ్యాణ్ బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, మహిళా నాయకురాలు బుజ్జ నిర్మల, మహేశ్వరి, సత్తమ్మ, బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షులు చాగంటి బాల నరసింహా, నాయకులు బేతాళ నరసింహ, కృష్ణ, గుండాల మండల పార్టీ అధ్యక్షులు పోలాస వెంకన్న, నాయకులు సీసా రాజు, ఓడిగల బిక్షపతి, వనమాల సత్యనారాయణ, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు....

# మహిళల పక్షపాతి : కాంగ్రెస్ పార్టీ...!

నల్లగొండ డిసిసి అధ్యక్షులు – పున్నా కైలాష్ నేత...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు..ఆదివారం నాడు యాదవ సంఘం భవన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు. శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో ఉండబడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేపట్టిన ధీశాలి అని కొనియాడారు..40 సంవత్సరాల నుంచి ఉన్న బిజెపిలో ఒక్కరైనా అధ్యక్షులు మహిళలను చేశారా ? జాతీయ పార్లమెంటు కమిటీలో మహిళలు ఉన్నారా నేడు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిలో ఎంతమంది మహిళలు ఉన్నారని ప్రశ్నించారు .దేశ రాష్ట్రపతిగా ప్రతిభా పాటేల్ ను రాష్ట్రపతి చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు నేడు పార్లమెంటులో కుట్రపూరితంగా మోడీ ప్రవేశపెట్టిన బిల్లు విగిపోవడానికి బిజెపి ఫాసిస్టు విధానాలు కారణమన్నారు! డీలిమిటేషన్ లో మహిళల బిల్లులను తీసుకురావడం పెద్ద కుట్రగా అభివర్ణించారు..2023లో ఆమోదించిన మహిళా బిల్లును ఇప్పుడు ఉన్న పార్లమెంటు శాసనసభ సభ్యుల ఆధారంగా యధాతథంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు..బిజెపి తన సామ్రాజ్యవాద కాంక్షతో చీకటి ఎజెండాను అమలు పరచడం ద్వారా దక్షిణా భారతదేశ మరియు చిన్న రాష్ట్రాలను దెబ్బతీయడానికి ఎన్నుకున్న రాజకీయ ఎత్తుగడ అని అలాంటి బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని 2023లో ఆమోదించిన బిల్లును యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు..మనువాదం ఆధారంగా ఏర్పడ్డ బిజెపి ఏనాటికి మహిళలను గౌరవించదని నేడు మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని మొసలి కన్నీరు కారుస్తున్న మోడీని దేశ మహిళలు నమ్మరని ఎద్దేవా చేశారు..ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్,రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి,తోటకూరి పరుశురాములు,ముంతాజ్ అలీ,చర్లపల్లి గౌతం పగిళ్ల రాజు,రవితేజ,వేముల గోపీనాథ్,అశోక్,ఇంధనూరి శీను, పరశురాం,చకిలం ఫణి కుమార్,శ్రీను నాగార్జున గౌడ్,శరత్,పరశురాం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ప్రైవేటు ట్రావెల్స్ కు కళ్లెం.. 'ఒకే దేశం, ఒకేవిధానం' రద్దు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రయాణికుల భద్రతను విస్మరిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకున్నాయి. 'ఒకే దేశం, ఒకే విధానం' పేరుతో అమలులో ఉన్న ఆల్ ఇండియా పర్మిట్ల విధానాన్ని కేంద్రం రద్దు చేసింది. ఇకపై ప్రైవేటు ట్రావెల్స్ ఎక్కడ తిరుగుతాయో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు పొందాలని స్పష్టం చేసింది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం తగ్గడంతో పాటు, బస్సుల భద్రతా ప్రమాణాలు మెరుగుపడి ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నారు.


## పదవీ విరమణ సన్మాన సభలో పాల్గొన్న : కుందూరు జానారెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత...!

ఘనంగా తోట రామాంజనేయులు పదవీ విరమణ సన్మాన సభ

ముఖ్య అతిథులుగా హాజరైన జానారెడ్డి, పున్న కైలాష్ నేత







**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగిగా సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో సేవలు అందించి పదవీ విరమణ పొందిన తోట రామాంజనేయులు సన్మాన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది..ఈ వేడుకకు మాజీ సి.ఎల్.పి నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఉద్యోగ విరమణ చేసిన రామాంజనేయులు జానారెడ్డి మరియు పున్న కైలాష్ నేత శాలువా కప్పి, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాంజనేయులు నిబద్ధతను, వృత్తి పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని కొనియాడారు,పున్న కైలాష్ నేత సందేశం : "సమాజ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకం. విధి నిర్వహణలో రామాంజనేయులు చూపిన చొరవ అభినందనీయం..ఆయన అనుభవం మున్ముందు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుంది"...ఈ సన్మాన మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు రామాంజనేయులు కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయంలో కానరాని త్రాగునీటీ




**బెల్లంపల్లి ఏప్రిల్ 20(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ తాసిల్దార్ కార్యాలయంలో త్రాగునీరు కోసం తల్లడిల్లుతున్న వృద్ధులు,సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఒక వృద్ధుడు దాహం వేయడంతో రెవెన్యూ కార్యాలయంలో సుమారుగా 30 నిముషాలు త్రాగునిటికోసం వెతికాడు.రెవెన్యూ కార్యాలయానికి రోజువారీగా వివిధ గ్రామాల నుండి వృద్ధులు,వితంతులు, యువతి యువకులు వారి వారి పనులపై వస్తుంటారు,పోతుంటారు,కానీ రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వారి సౌకర్యార్థం తాగునిటీని అందరికీ అందుబాటులో ఉంచాలి.సోమవారం జరిగిన వైనం ఇదే,త్రాగడానికి మంచినీరు అందరికీ కనిపించే విధంగా ఉంచకుండా ఎన్నికల విభాగం,చివరి రూములో త్రాగునీరు పెట్టినారు.ఆలా పెట్టడం వల్ల దాహం వేసిన వృద్ధులు త్రాగునీరు కానరాక నానా ఇబ్బందులకు గురవుతున్నారు.అసలే మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని మంచినీరు అందరికీ కనిపించే విధంగా,అలాగే కార్యాలయానికి వచ్చిన వారికీ అందుబాటులో ఉండేవిదంగా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు సూచింస్తున్నామని. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓపిడిఆర్) కార్యవర్గ సభ్యులు అంబాల మహేందర్ కోరారు...

## చండూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు...!

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చండూరు లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజక వర్గాలకు ఆరు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు..





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ మరియు సహకారంతో,చండూరు మండల కేంద్రంలో అత్యాధు నిక వసతులతో కూడిన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' మంజూరైంది..నల్గొండ జిల్లాలోని ఆరు నియోజక వర్గాలకు ఆరు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు..మునుగోడు నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో, ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తరహాలో ఈ పాఠశా లను ఏర్పాటు చేస్తున్నారు..ఈ పాఠశాలలో (కృత్రిమ మేధస్సు) బోధన, డిజిటల్ లెర్నింగ్, క్రీడా ప్రాంగణాలు, మరియు ఉచిత అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి ఈ పాఠశాల కార్యరూపం దాల్చనుంది..చండూరు చుట్టుపక్కల మండలాల విద్యార్థులకు, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడమే ఈ స్కూల్ ముఖ్య ఉద్దేశం..ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రభు త్వ పాఠశాలల ఆధునీకరణలో భాగంగా ఈ 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' మంజూరు ఒక ప్రధాన మైలురాయిగా భావిస్తున్నారు.. నల్లగొండ జిల్లాలో మునుగోడు (చండూరు), నల్గొండ (దోమలపల్లి) నాగార్జునసాగర్ (పెద్దవూర) నకిరేకల్, మిర్యాలగూడ దేవరకొండ నియోజక వర్గాలలో 6 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి..కార్పొ రేట్ స్థాయిలో తరగతి గదులు, క్రీడ మైదానాలు, ప్రయోగ శాలలు అభివృద్ధి చేయనున్నారు...

# ముఖ్యమంత్రి కష్టాన్ని ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలదే: ప్రత్తిపాటి

స్వయం సహాయక సభ్యులు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.

115 మంది వీఓఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట ఏప్రిల్ 20( అఖండ భూమి న్యూస్):** స్వయం సహాయక సంఘాల మహిళలందరూ విధిగా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టాన్ని ప్రజలు గుర్తించేలా చూడాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్త్రీ సాధికారతే ధ్యేయంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రతి పథకంపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాల్సిన బాధ్యత వీఓఏలదేనని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని 4013 మంది డ్వాక్రా మహిళలకు ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు వీఓఏలు నిరంతరం శ్రమిస్తుంటారని, వారు బాగుంటేనే మహిళా సంఘాలు బాగుంటాయని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్), వెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, తొలుత 115 మంది వీఓఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) లకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసి, వారి నుద్దేశించి మాట్లాడారు.

**మహిళలకు పట్టుదల, ఓర్పు, సహనం ఎక్కువ**

ఒక్కో వీఓఏ పరిధిలో 400 మంది స్వయం సహాయక సభ్యులున్నారని, వారి యొక్క కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి గ్రూపు నిర్వాహకులు పట్టుదలతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. మహిళలకు పట్టుదల, ఓర్పు, సహనం ఎక్కువని, అందుకే వారు అనుకున్నది సాధించడంలో పురుషుల కంటే మిన్నగా ఉంటారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. వీఓఏలను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, డిఆర్డివో పిడి ఝాన్సీ రాణి, మూడు మండలాల ఏపీయంలు, సీసీలు, సివోలు, విఓఏ లు, తదితరులు పాల్గొన్నారు.

# తంటికొండ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించిన దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, పాలక మండలి సభ్యులు చింతల నాగేశ్వరరావు, బొట్ట రామకృష్ణ అనంతరం స్వామివారి శేష వస్త్రం కప్పి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటగిరి శిఖరమున వెలిసిన వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం ఏప్రిల్ 27 నుండి మే 1వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను ఆహ్వానించడానికి ఇచ్చేశామని జ్యోతుల నెహ్రూ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం కోసం 6 కోట్ల రూపాయలు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి నిధులు మంజూరు చేయడం కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇప్పటికే స్వామివారి కొండపైకి ఘాట్ రోడ్, రిటర్నింగ్ వాల్స్ కోటి 75 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని కొండకు డ్రైను, రోడ్డు నిర్మాణం కొరకు నూతనంగా 50 లక్షలు వ్యయంతో మొదలు పెట్టడం జరిగిందని ఆలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోదేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుంకర వీరమణి చంటి, వేగి దుర్గా దేవి సాంబశివ, ఆలయ పురోహితులు బృందావనం ఫణి, కార్యనిర్వహణాధికారి చల్లాఉదయబాబునాయుడు,ఆలయ గుమాస్తానారా చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దుష్ట శక్తుల ప్రభావం చంద్రబాబుపై పడకూడదనే గుమ్మడికాయల దిష్టి తీశాం : ప్రత్తిపాటి

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అలుపెరగక శ్రమిస్తున్న నాయకుడికి చెడు దృష్టి సోకకూడదనే ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయించాం.

రాష్ట్ర.. జాతీయ రాజకీయాలకు దశ, దిశ చూపిన గొప్ప రాజకీయ నాయకుడు చంద్రబాబు.

ఆయన సంక్షేమ పంథాను అనుసరించేందుకు దేశంలో అనేక రాజకీయ పార్టీలు పోటీపడుతున్నాయి.


ఎన్నికల మేనిఫెస్టో, సూపర్-6 అమలుతో చంద్రబాబు మరోసారి సంక్షేమసారథినని నిరూపించుకున్నారు.

చిలకలూరిపేటలో అంబరాన్నంటిన చంద్రబాబు జన్మదిన సంబరాలు.

తన నివాసం వద్ద తెలుగుమహిళలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి గుమ్మడికాయల దిష్టి తీసి, పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే.

పార్టీశ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి, పలుచోట్ల నిర్వహించిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న ప్రత్తిపాటి.

పట్టణంలోని అన్నక్యాంటీన్లు పరిశీలించి పేదలతో కలిసి భోజనం చేసిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రాభివృద్ధి.. ఆంధ్రుల సంక్షేమం కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్న ప్రజా నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుపై కొన్ని రాజకీయ దుష్ట శక్తుల చెడు ప్రభావం పడకూడదనే, నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా గుమ్మడికాయలతో చంద్రబాబు చిత్రపటాలకు దిష్టి తీసి, పాలాభిషేకం చేయడం జరిగిందని చిలకలూరిపేట శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడి జన్మదినాన్ని పురస్కరించుకొని, సోమవారం పట్టణంలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పుట్టిన రోజు సంబరాలు అంబరాన్నంటాయి. తొలుత తన నివాసం వద్ద చంద్రబాబు చిత్రపటానికి గుమ్మడికాయలతో దిష్టితీసిన ప్రత్తిపాటి. పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. నివాసం నుంచి పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, ప్రధాన నాయకులు, పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించిన ప్రత్తిపాటి.. కళామందిర్ కూడలిలోని శివాలయానికి వెళ్లి చంద్రబాబు , ఆయన కుటుంబసభ్యుల పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ప్రత్తిపాటి పాల్గొని ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనలు నిర్వహించి కేక్ కటింగ్ చేశారు.. అక్కడి నుండి ఆర్టీసీ బస్ స్టాండ్ లో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. చివరిగా పట్టణంలోని మూడు అన్నక్యాంటీన్లను పరిశీలించి, పేదలతో కలిసి అక్కడే భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర, జాతీయ రాజకీయాల పంథాను మార్చిన గొప్ప నాయకుడు చంద్రబాబు రాష్ట్ర, జాతీయ రాజకీయాల పంథాను మార్చి, సరికొత్త దశ, దిశ చూపిన గొప్ప రాజకీయ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జన్మదినాన్ని ప్రజలు తమ ఇంట్లో పండుగలా జరుపుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు ఆలోచనావిధానాన్ని ప్రధాని మోదీయే గౌరవిస్తారని, ఆయన సంక్షేమ ఫార్ములాను దేశమంతా అమలు చేయాలని చూస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న తమిళనాడులో అక్కడి పార్టీలు చంద్రబాబు ఏపీలో అమలుచేస్తున్న పథకాల అమలుకు మొగ్గు చూపుతున్నాయన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టో, సూపర్-6 అమలుతో చంద్రబాబు తనను తాను మరోసారి గొప్ప సంక్షేమసారథిగా నిరూపించుకున్నాడన్నారు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో చంద్రబాబు అగ్రస్థానంలో ఉంటారన్నారు. పేదరికం లేని రాష్ట్రాన్ని తయారుచేసేందుకు, అభివృద్ధిలో ఏపీని ప్రపంచానికే ఆదర్శంగా నిలిపేందుకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. నదుల అనుసంధాన సృష్టికర్త...పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపనలో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాల గ్రహీత. నదుల అనుసంధాన సృష్టికర్తగా దేశంలోనే చరిత్ర సృష్టించిన నాయకుడిగా చంద్రబాబు నిలిచారని, యువత విద్యాభ్యాసం పూర్తయ్యేనాటికే వారికోసం ఉద్యోగాలు ఎదురుచూడాలన్న లక్ష్యసాధన కోసం పాటుపడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపన.. పెట్టుబడుల ఆకర్షణలో జాతీయ.. అంతర్జాతీయ ప్రశంసలు, పురస్కారాలు పొందిన దార్శనిక నాయకుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండునూరుళ్లు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం అందచేయడం నిజంగా అభినందించాల్సిన విషయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, వార్డు, గ్రామ, కమిటీలు, తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ , మధు మోహన్ మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134--1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి , లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత మరియు మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం మరియు శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు. 'కాయక? కైలాస' (కష్టపడి పనిచేయడమే కైలాసం) అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే బహుజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ , బి.సి. అభివృద్ధి అధికారి శ్రీ జయరాజ్ సహాయ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, బి.సి. నాయకులు నాగరాజు, లింగాయత్ సమాజ ప్రతినిధులు కపిల ప్రభాకర్ గారు మరియు ఇతర నాయకులు అశ్వక్, నరేష్,శాంతయ్య, స్వప్న, పవన్ తదితరులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటమి గెలుపుకు నాంది...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్);** ఓటమి గెలుపుకు నాంది అని క్రీడా నైపుణ్యత పెంచుకోవడానికి మానసిక ఆలోచనను ప్రేరేపిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్రవైన స్వామి, ఆశ పోయిన అక్షర శ్రీనివాస్ లు అన్నారు. గత మూడు రోజులుగా దోమకొండ మండల స్థాయిలో జరిగిన క్రికెట్ టోర్నీలో విజేతలుగా నిలిచిన వారికి స్పాన్సర్ చేసి బహుమతులు సోమవారం అందజేశారు విన్నర్ గా దోమకొండకు చెందిన ఛాంపియన్ టీం అలాగే దోమకొండకు చెందిన వారియర్ టీం రన్నర్ గా విజయం సాధించాయి ఈ టోర్నీలో మొత్తం పది టీంలు పాల్గొనగా నిర్వాహకులు మహేష్ సుమంత్ వంశీ టీమ్లకు కావలసిన ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆశ బోయిన అక్షర శ్రీనివాస్, అబ్రబోయిన రాజు అంకత్ నర్సింలు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నారా చంద్రబాబునాయుడు76, జన్మదిన వేడుకలను ఆత్మకూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు





**ఆత్మకూర్, శ్రీశైలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బుడ్డా అన్న క్యాంటీన్ ను సందర్శించి, పేదలకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి చంద్రబాబు జన్మదినం సందర్భంగా వారి సతీమణి నారా భువనేశ్వరి రూ.76లక్షల విరాళంతోరాష్ట్ర వ్యాప్తంగా అన్ని అన్న క్యాంటీన్ లలో ఉచిత అన్నదానం ఏర్పాటు.

## శ్రీశైల మండలం సున్నిపెంట లో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





**సున్నిపెంట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సున్నిపెంట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సీఎం చంద్రబాబు 76వ జన్మదిన సందర్భంగా మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు పలువురు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండి స్పందించే నాయకత్వం, పారదర్శకతతో కూడిన పరిపాలన, భవిష్యత్తును ముందుగానే అంచనా వేసే దూరదృష్టి వంటి విశిష్ట లక్షణాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం నేటి తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించడంలో చంద్రబాబు పాత్ర కీలకమని కొనియాడారు. దేశ రాజకీయాల్లో ఆయన ఒక విజినరీ లీడర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఆంధ్రా రైల్వే ప్రాజెక్టుకు రూ.9,889 కోట్లు కేటాయించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు సత్యనారాయణ మూర్తి



**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 20 ):** ఆంధ్రప్రదేశ్ కు కీలకమైన మరో రైల్వే ప్రాజెక్టు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు, రైల్వేమంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్ కు కాకినాడ జిల్లా బీజేపీ ఎక్సిక్యూటివ్ మెంబర్ ఐవివి సత్యనారాయణ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా రాజమండ్రి నుండి విశాఖకు 3వ,4వ రైల్వే లైన్లు ఏర్పాటుచేస్తారని,దీనికోసం కేంద్రం రూ.9,889 కోట్లు కేటాయించిందని,గోదావరిపై 4.3 కి.మీ. రైల్వే వంతెన వస్తుందని సత్యనారాయణ మూర్తి తెలిపారు.ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చాలా కీలకమని,ఈ ప్రాజెక్టు వల్ల కాకినాడ జిల్లాకు,కాకినాడ పోర్టుకు అనుసంధానత పెరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.మరిన్ని నూతన రైళ్లు దేశవ్యాప్త ప్రయాణాలకు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని సత్యనారాయణ మూర్తి తెలిపారు.

## బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి. ఎంఈఓ శ్రీధర్





**మాచవరం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని మాచవరం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ కోరారు. సోమవారం మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాం టై బెల్ట్ బ్యాగులు అలాగే పోషకాహారం తల్లికి వందనం విద్యా దీవెన లాంటి ఎన్నో పథకాలను అమలుపరుస్తుందని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు పిల్లలను పనులకు మానేసి బడులకు పంపించాలని ఆయన సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చెంచులకు పెద్దపీట అంతా వట్టి మాట...?





చెంచుల దుకాణాల్లో దళారుల జోక్యం ఎందుకు...?

దేవస్థానంలో ఎవరెవరి వాటా ఎంత...?

పాలకమండలి ఒకరికే వంతు పాడడం ఎందుకు...?

**శ్రీశైలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానంలో చెంచులకు పెద్దపీట అంతా వట్టి మాట అనేది క్షేత్రంలో చెంచుల్లో చర్చనీయాంశంగా మారింది. పాలకమండలి ఒకరికి వంతు పాడడం ఏమిటి అన్నది ప్రశ్నార్థకమైంది. అయినా చెంచు దుకాణాల్లో దళారుల జోక్యం ఎందుకు అన్నది కూడా వైరల్ గా మారింది. ప్రైవేటు దళారులు చెంచుల దుకాణాల్లో జోక్యం చేసుకుంటూ వాటాలు పంచు కుంటున్నారని ఆరోపణలు కూడా వెలువెత్తుతున్నాయి. నాయకులమని చెప్పుకునే కొందరు చెంచులను అంటిపెట్టుకొని తమ స్వలాభాన్ని చేయి చిక్కించుకుంటున్నారని చెంచుల్లో చర్చనీయాంశంగా మారింది. ఏ స్వలాభము లేనిది చెంచులను అంటిపెట్టుకొని ఉండడంలో ఆ నాయకుల ఆంతర్యం ఏమిటో తెలియ రావలసి ఉంది. మా ఐదు మంది చెంచులకు ఓ న్యాయం,మరో ఓ చెంచుకు మరో న్యాయం ఇదెక్కడి తీర్పు స్వామి మల్లన్న అంటున్నారు చెంచు గిరిజనులు. దేవస్థానం పాలకమండలి,అధికార యంత్రాంగం మా చెంచుల మధ్య చిచ్చు పెట్టిందని బోరున విలపిస్తున్నారు. పలుకుబడి ఉంటే ఓ విధంగా పలుకుబడి లేకుంటే ఓ విధంగా చూడడం మా గిరిజన గూడెంలో సరికాదని అంటున్నారు చెంచులు.ఐదు మంది చెంచులకు మరుగుదొడ్ల వద్ద దుకాణాలు మరో చెంచుకు రహదారి పక్కన దుకాణం కేటాయించడం ఎంతవరకు సమంజసం గా ఉందని పాలకమండలిని,అధికార యంత్రాంగాన్ని చెంచులు విమర్శిస్తున్నారు. మా చెంచు మల్లయ్య దగ్గర మమ్మల్ని చిన్నచూపు చూస్తూ చేయడం సరైనది కాదని వాపోతున్నారు. పలుకుబడి కలిగిన వారికి అనుమతులు లేకుండానే దుకాణాలు కేటాయించడం ఇది అధికారులకే చెల్లుతుందని అంటున్నారు చెంచులు. రెవెన్యూ విభాగంలో పనిచేసే ఓ అధికారి ప్రైవేట్ వ్యక్తులకు ప్రోత్సహిస్తూ దుకాణం ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారని చెంచుల్లో ఆవేదన వెళ్ళు విరుస్తుంది. విద్యుత్ శాఖ వారికి కూడా పంచిపెట్టి కరెంటు స్తంభాలను మార్పులు చేర్పులు కూడా ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి.మా ఐదు మంది దుకాణాలు కూడా ఒకే వరుసలో నిర్మించండి అని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. మేము చెంచులము కాదా మా పట్ల వివక్ష ఎందుకు అంటూ తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఇప్పటికైనా పాలకమండలి,దేవస్థానం ఉన్నతాధికారులు చెంచులకు సమన్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని చెంచులు వేడుకుంటున్నారు.

# నాతవరం మోడల్ ప్రైమరీ స్కూల్లో యానివర్స్ డే నిర్వహించిన పాఠశాల యాజమాన్యం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామం లోపల మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సోమవారం యానివర్స్ డే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమిలి మృదుభాషిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజన వీర సూర్య చంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రాథమిక విద్యను చిన్న భిన్నం చేసిందని దానివలన విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురయ్యారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాథమిక విద్యను ఒకే దాటిపైకి తీసుకువచ్చి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఒక దగ్గరే ఉంచి వారికి విద్యాభ్యాసం చేయాలని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర గౌరవ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ తీసుకున్న ముహూర్తరమైన నిర్ణయాల వలన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్లే దిశగా ప్రభుత్వ పథకాలను అందించడం జరిగింది ఈ యొక్క విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి వాటిని అమలు చేస్తున్న ఉపాధ్యాయులకు పిల్లల తల్లిదండ్రుల నుంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బ్రహ్మాజీ ఎంఈఓ 2 కామరెడ్డి వరహాలు బాబు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియా నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వెలగా వెంకటకృష్ణారావు మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ నాతవరం కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం పైల సూరిబాబు నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు ఉపాధ్యాయులు పైల బాబు మాస్టారు సగరపు జగన్నాథం కుమారి మేడం భాను ప్రశాంతి ఇంగ్లీష్ టీచర్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పోలవరపు నాగబాబు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అన్నవరం తొలి పావంచా వద్ద సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక పూజలు --పేదలకు పలు సేవా కార్యక్రమాలు





**శంఖవరం,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 20):** కాకినాడ జిల్లా అన్నవరం వద్ద గల ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం తొలి పావంచా వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో,దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింతగా కొనసాగాలని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడుకు స్వామివారి ఆశీస్సులు లభించి,ఆరోగ్యంగా,ఆయుష్షుతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం పేదలకు అన్నదానం, దుప్పట్లు తదితర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ),అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పర్వత సురేష్,నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,అన్నవరం టౌన్ నాయకులు వీర్ల సూరిబాబు,బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు,కత్తిపూడి సొసైటీ అధ్యక్షులు గాబు కృష్ణమూర్తి,యువ నాయకులు సాదనాల లక్ష్మిబాబు,పలివెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ సెంటర్లువద్దు...ఏ.ఐ.సీ.సీ.టీ.యూ ధర్నా...!!



రాష్ట్రంలో దాదాపు 10,50,000 మంది విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్నారు...!!

స్మార్ట్ సెంటర్లను స్మార్ట్ కాంట్రాక్ట్ కాంట్రాక్టర్లకు ఇవ్వడం బాధాకరం...!!

ఏజెన్సీ వాళ్లని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి...!!

400 మందికి పై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలి..!!

కనీస వేతనం 36 వేల రూపాయలు ఇవ్వాలి...!!

విజయవాడలో పెద్ద ఎత్తున జనం సమీకరించి ధర్నా చేపడతాం అని హెచ్చరిక...!!

సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ ,డిమాండ్స్...!!

**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏ.ఐ.సీ.సీ.టీ.యు ఆధ్వర్యంలో రాష్ట్రంలో 1,50,000 మందికి ఉపాధి కల్పిస్తూ విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్న వంట ఏజెన్సీలను తొలగించి స్మార్ట్ కిచెన్ సెంటర్లకు బడా కాంట్రాక్టర్లకు అప్పగించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కార్యదర్శి వేముల.బక్కయ్య,దుర్గం పుల్లారావు నాయకత్వంలో ధర్నా చేయడం జరిగింది.నోయిడాలో కనీస వేతనాలు ఇవ్వాలని వారాంతపు సెలవు మంజూరు చేయాలని,రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని అదనపు శ్రమకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించిన 400 మంది పైగా కార్మికుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూవారు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేసారు.అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించిన కనీస వేతనం 36 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల వేతన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే విజయవాడలో పెద్ద ఎత్తున జనాల్ని సమీకరించి మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ ముఖ్య అతిథిగా హాజరై కార్మిక వ్యతిరేక విధానాలు మోదీ అమిత్ షా మానుకోవాలని లేకుంటే కార్మిక నిరసన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తరప్రదేశ్లో కనీస వేతనం కూడా ఇవ్వకుండావెట్టి చాకిరి చేయిస్తున్న మల్టీ నేషనల్ కంపెనీలకు వ్యతిరేకంగా ఢిల్లీ నోయిడా జాతీయ రహదారి వేలాది మంది దిగ్బంధనం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగివచ్చి కార్మికులతో చర్చలు జరపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.పాఠశాల పారిశుద్ధ్య కార్మికులు జీవనోపాధి దెబ్బ కొట్టాలని చంద్రబాబు చూస్తే తగిన గుణపాఠం చెప్తారని డి.హరినాథ్ హెచ్చరించారు.కృష్ణాజిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషిచేసిన శేషగిరిరావు సేవలను కొనియాడుతూ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరికల కళావతి,భవాని మేకల కుమారి,సీతామాలక్ష్మి భూతం మారయ్య తదితరులు పాల్గొన్నారు.సబ్ కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయ సమస్యల సాధనకు పి.ఆర్.టి.యు ఉద్యమ శంఖారావం

ఈనెల 21న కలెక్టరేట్ల వద్ద ధర్నా 25న చలో విజయవాడకు పిలుపు



**గొలుగొండ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 21న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా, అలాగే ఏప్రిల్ 25న విజయవాడ ధర్నా చౌక్ వద్ద చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గొలుగొండ మోడల్ ప్రైమరీ పాఠశాలలో మండల పి.ఆర్.టి.యు ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న మొండిబకాయిలు చెల్లించాలని, ఐఆర్ విడుదల చేసి పి.ఆర్.సి కమిటీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసు, బానోజీరావు, బాలకృష్ణ, ఉమతో పాటు నాయకులు కన్నంరెడ్డి పాల్గొన్నారు.

# పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి సహకారం.ఎ పద్మజ



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** పౌష్టికాహారం ఆరోగ్యానికి సహకారం అందిస్తుందని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడియస్ బోయలపల్లి సెక్టార్ సూపర్ వైజర్ ఏ. పద్మజ అన్నారు.సోమవారం నాడు యర్రగొండపాలెం మండలం లోని బోయలపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం పై అవగాహనా కార్యక్రమాన్ని యర్రగొండపాలెం సీడీపీఓ హేమలత భాస్కర్ ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ పద్మజ మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం తప్పనిసరి అని పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి సహకారం లభిస్తుందని,గర్భిణులు,బాలింతలు, చిన్నారులకు సమతుల ఆహారం ఎంతో అవసరమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కొరవడి దీంతో అనేక రుగ్మతలకు గురవుతున్నారని,ఇలాంటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలు కలిగిన ఆహారం అందించడమే కాకుండా,ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించేలా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 8 వ తేదీ నుంచి 22 వ తేది వరకు 15 రోజుల పాటు అన్నీ ఐ సి డి యస్ ప్రాజెక్టు అన్నీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు,బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన అంశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తల్లిపాల ప్రాముఖ్యత,చిరుధాన్యాలు తీసుకోవడంవల్ల కలిగే లాభాలు,పరిసరాల పరిశుభ్రత,చేతుల పరిశుభ్రత,శిశువుల్లో ఇన్ఫెక్షన్ల నివారణ,వ్యాయామం,పండ్లు ,కూరగాయల వినియోగం, పౌష్టికాహారం తయారీ విధానం,రక్తహీనత వల్ల కలిగే నష్టాలు,వయస్సుకు తగిన ఎత్తు బరువు లేని పిల్లలను గుర్తించి నివారణ చర్యలను తీసుకోవాలని తెలిపారు.చిన్నారులకు జంక్ ఫుడ్ మరియు ఖుర్ ఖురే పాకెట్లను గ్యాస్ ట్రబుల్ వచ్చే అవకాశం ఉందని,మొబైల్ ఫోన్లు పిల్లలకు ఇవ్వకూడదని తద్వారా అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో బోయలపల్లి అంగన్వాడీ కార్యకర్తలు ఎం.ప్రభావతి, పువ్వాడ కుమారి, వల్లెం.వెంకటలక్ష్మి,సుజాత కుమారి,ఆయాలు యన్.శివ,వి.ఈశ్వరమ్మ, కొమ్ము. పిచ్చమ్మ ,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# డిహెచ్పీఎస్ మార్కాపురం జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయండి



**యర్రగొండపాలెం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** డీహెచ్పీఎస్ మార్కాపురం జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని, ఈ మహాసభ ఈ నెల 22వ తేదీన మార్కాపురంలోని ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని డీఎచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య తెలిపారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవన పరిస్థితులు అగమ్య గోచరంగా ఉన్నాయని అన్నారు. నానాటికి పేదరికం, దారిద్యం లోకి కూరుకుపోతున్నారని అన్నారు. విద్య, వైద్యం సక్రమంగా అందక కునారిల్లుతున్నారు. పౌష్టిక ఆహారం దొరక్క అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. మాతా, శిశు మరణాలు ఇంకా సంభవిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవాళ్ళు సైతం ఎస్సీ, ఎస్టీ లపై దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. వెలివేతలు, సాంఘిక బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు, రక్షణ చట్టాలు నిర్వీర్యం అయిపోయాయన్నారు. దళిత, ఆదివాసీల ప్రజాస్వామిక వాదులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కృష్ణ గౌడ్, సింగప్రసాద్, ఉప్పూరి అబ్రహాము, తూమాటే వెంకటేశ్వర్లు, కందుల నాగయ్య, వై వెంకట శివయ్య, తదితరులు పాల్గొన్నారు .

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలి

వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలూరు జనసేన ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప ప్రత్యేక పూజలు



**దేవనకొండ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.. కర్నూలు జిల్లా దేవనకొండలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ తెర్నేకల్ వెంకప్ప గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తెర్నేకల్ వెంకప్ప గారు మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు.పవన్ కళ్యాణ్ గారు గత శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, ఆ క్రమంలోనే ఆయనకు ఒక శస్త్రచికిత్స జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారని, పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరికొంత సమయం పడుతుందని వైద్యులు సూచించినట్లు పేర్కొన్నారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యంగా ఆడబిడ్డల రక్షణ కోసం నిరంతరం తపించే నిఖార్సైన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. స్వలాభం చూసుకోకుండా, నిరంతరం ప్రజా సంక్షేమం కోసమే పరితపించే ఇటువంటి నాయకుడు రాష్ట్రానికి ఎంతో అవసరమని, ఆయన త్వరగా కోలుకుని మళ్ళీ ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆయన ఆరోగ్య ప్రాప్తి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఆలూరులో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు



**దేవనకొండ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు ఆలూరు నియోజకవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వైకుంఠం శివప్రసాద్ గారు మరియు యువ నాయకులు డాక్టర్ వైకుంఠం సాయిదినేష్ గారు పాల్గొని కేక్ కట్ చేసి, చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని వారు ఆకాంక్షించారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు:** దేవనకొండ మండలం నుండి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగుడు, మల్లికార్జున గౌడ్, గోవింద్ గౌడ్, గిడ్డయ్య గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, రామదాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు చిన్న రామప్ప, వెలమకూరు భాస్కర్, మహేశ్వర రెడ్డి, సురేంద్ర నాయుడు, బండగట్టు సుంకన్న, నక్క బాలకృష్ణ, శాంత కుమార్ గౌడ్, నాగేంద్ర గౌడ్, సంజప్ప, విజయ్ కుమార్ గౌడ్, ఈడిగ రామచంద్ర, మాచపురం సురేష్, గద్దెరాళ్ల సూరన్న తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేదలకు అన్నదాన కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గారి పట్ల ప్రజలకు ఉన్న ఆదరణకు ఈ వేడుకలే నిదర్శనమని వైకుంఠం కుటుంబ సభ్యులు పేర్కొన్నారు

# చెరుకుపల్లి ఎస్ఐగా కందుల తిరుపతిరావు



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** చెరుకుపల్లి స్టేషన్ నూతన ఎస్సైగా కందుల తిరుపతిరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. నిజాంపట్నం స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తూ చెరుకుపల్లి స్టేషన్ కు బదిలీ అయ్యారు.

# బలిఘట్టంలో శివపార్వతుల విగ్రహాలు ప్రతిష్టించాలని వైసీపీ ప్రతిపాదన

పెద్ద చెరువు ప్రాజెక్ట్పై రైతుల ఆందోళన -- ప్రత్యామ్నాయంగా బలిఘట్టం ప్రాధాన్యం ఇవ్వాలి.

-దారమఠం,చీడిగుమ్మలలో వైఎస్సార్సీపీ శ్రేణుల ప్రత్యేక పూజలు



**గొలుగొండ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో "సృష్టి క్షేత్రం" పేరుతో 108 అడుగుల పార్వతి పరమేశ్వరుల విగ్రహాల నిర్మాణానికి ప్రతిపాదనలు రావడంతో, ఆ ప్రాంత రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పెద్ద చెరువు ఆయకట్టు కింద ఉన్న సాగుభూములకు నష్టం కలిగే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్సీపీ శ్రేణులు బలిఘట్టం పుణ్యక్షేత్రాన్ని ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొలుగొండ మండలం దారమఠంలోని శ్రీఉమా ధార మల్లేశ్వరస్వామి ఆలయంలో మరియు చీడిగుమ్మల గ్రామ శివాలయంలో నాయకులు పూజలు చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన బలిఘట్టం శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి సన్నిధి ప్రాంగణంలో శివపార్వతుల విగ్రహాలను నిర్మిస్తే, ఆ ప్రాంతానికి మరింత ఆధ్యాత్మిక ప్రాధాన్యం పెరగడంతో పాటు భక్తుల రాకపోకలు కూడా అధికమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# జాతరను తలపించిన సాగిన బడిపిలుస్తుంది కార్యక్రమం

గురిజేపల్లి పాఠశాలలో ఘనంగా విద్యా ఉత్సవం.ఎంఈఓ ఆంజనేయులు.



**యర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్) ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఎంపీపీస్ గురిజేపల్లి పాఠశాలలో బడి పిలుస్తుంది కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వారికి జాతీయ జెండాలతో పూలతో,చప్పట్లతో ఘన స్వాగతం పలికారు.5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులతో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి,స్నాతకోత్సవం నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించి వారి విద్యా ప్రయాణానికి అభినందనలు తెలిపారు.అనంతరం "మన బడి పిలుస్తుంది" అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి,ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ,క్లస్టర్ హెచ్ఎం హేమల నాయక్,హెచ్ఎం వెంకట సుబ్బయ్య,ఉపాధ్యాయులు, లలిత గురవమ్మ,సునీత, చాంద్ బాషా,గాలెయ్య,రసూల్ తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా టాపర్ షేక్ షాజీయాకు అభినందించిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో 2వ ర్యాంక్, పల్నాడు జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించిన చిలకలూరిపేట మునిసిపల్ డి ఈ ఈ షేక్ అబ్దుల్ రహీం కుమార్తె షేక్ షాజియా ను అభినందించి, సత్కరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతి అడుగునూ జాగ్రత్తగా వేస్తూ, లక్ష్యంతో చదివితేనే విజయం వరిస్తుందని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, అదేవిధంగా విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని పెట్టుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

మంగళవారం 21 - 04 - 2026

# పారిశ్రామిక అభివృద్ధి పేరుతో భూ దోపిడీ...!!

## డి.హరినాద్ ,సి.పి.ఐ (ఎం.ఎల్) బరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** జమీందారీ,సంస్థానా ధీశుల,జాగిర్దారి వ్యవస్థ రద్దు చెయ్యాలని"దున్నే వానికే భూమి"కోసం వేలాదిమంది ప్రాణార్పణ చేసిననక్సల్ బరి,శ్రీకాకుళం తెబాగా,పునఃప్రా,వాయలార్,తెలంగాణ పోరాటాలు చరిత్ర సృష్టించాయి.పాలకవర్గాలు పోరాటాల ఫలితంగా భూసంస్కరణ చట్టాలను చేయవలసిన పరిస్థితి నాడు ఏర్పడ్డాయి.ఆచార్య వినోవా బావే భూదాన పోచనపల్లి నుండి భూదాన ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.దేశవ్యాప్తంగా కొన్ని లక్షల ఎకరాల భూములు స్వాధీనం చేసుకుని భూసంస్కరణ చట్టం ప్రకారం పేదలకు పంచ పడ్డాయి.ఎన్డీఏ ప్రధానమంత్రిగా మోడీ పాలనలో ప్రభుత్వ భూములు లక్షల ఎకరాలు సెజ్ లపేరుతో కారిడార్ల పేరుతో,సోలార్ విండ్ పవర్ కంపెనీలకు ఫోర్టులకునయా జమీందారులకు సామాన్య ప్రజలను బుల్డోజర్లతో తొలగిస్తూ కారు చౌకగా ఎర్రతి వాచీలు పరిచి అప్పగిస్తూ నయా జమీందారులను చేస్తున్నారు.రాష్ట్రంలో13 లక్షల ఎకరాల పైగా సెజ్ లకు సేకరించిన భూములు,పడావుగా సాగులో లేని భూములుఖాళీగా ఉన్నాయి.వాటిని వినియోగించకుండా మూడు పంటలు పండే సుక్షేత్రమైన భూములను సేకరిస్తున్నారు.లేపాక్షి నాలెడ్జి హబ్,వాన్ పిక్,కడపలో కమర్షియల్ ఎయిర్పోర్ట్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పథకాలలో భారీ స్థాయి అవినీతి జరిగింది.అభివృద్ధి పేరుతోప్రాజెక్టుల కొరకు రైతుల నుండి భూములు సేకరించినప్పుడు ఐదు సంవత్సరాలలోపు ప్రాజెక్టు ఏర్పాటు కానప్పుడు ఆ భూములను రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన సవరణ చట్టం ప్రకారం గాని రైతులకు ఇవ్వాలి.ఆ విధంగా ఇవ్వకపోవడం వల్ల రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారు.ఒకవేళ ఆ భూములను వేరే ప్రాజెక్టు కొరకు వినియోగించాలనుకున్నప్పుడు తాజాగా ఉన్న మార్కెటు విలువలో 40% రైతులకు చెల్లించి ఆభూములు వినియోగించుకునేందుకు వీలవుతుంది.ఆ విధంగా చేయకుండా రైతుల ను మోసగిస్తోంది.విశాఖపట్నంలో అత్యంత ఖరీదైన భూములు ఉండే మధురవాడ,ఋషికొండ ప్రాంతాలలో టిసిఎస్ కు కాగ్నిజెంట్ టెక్నాలజీకి ఏ ఎన్ ఎస్ ఆర్ సంస్థలకు సుమారు 54 ఎకరాల భూములను 99 పైసలకే ఇవ్వాలనుకోవటం అత్యంత దుర్మార్గం.హార్బర్ పార్క్ బీచ్ రోడ్ లో 13.73 ఎకరాలు 700 కోట్ల మార్కెట్ విలువ చేసే భూమిని కేవలంసబ్ రిజిస్టార్ విలువకు సీఆర్ జెడ్ నిబంధనలకు వ్యతిరేకంగా లూలు సంస్థకు మాల్ ఏర్పాటు నిమిత్తం 99 సంవత్సరాలు పాటు లీజుకి ఇవ్వాలని నిర్ణయించడం ఎంత మాత్రం సమంజసం కాదు.మనదేశంలో వారికి ఏడు చోట్ల మాల్స్ ఉన్నాయి.ఏ ప్రభుత్వం స్థలాలు సమకూర్చి ఉండలేదు.విజయవాడలో పాత బస్టాండ్ కు చెందిన 1000 కోట్లకు పైబడిన స్థలాన్ని4 ఎకరాల 15 సెంట్లు99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టడానికి సిద్ధమయ్యారు రాష్ట్ర హైకోర్టులో ప్రజా పోరాటాల మేరకు ఆఆదేశం రద్దయింది.టూరిజం పాలసీ ముసుగులో మార్కెట్ విలువలో ఒక శాతం చొప్పున 99 సంవత్సరాలు పాటు ఇచ్చేందుకు చంద్రబాబునూతన విధానం తీసుకొచ్చాడు.టూరిజం అంబాసిడర్ గా రాందేవ్ బాబా ను కీర్తిస్తూ విశాఖపట్నంలో విలువైన 22 ఎకరాలుకొండలు అప్పగించారు.గుజరాత్లో ఖేన్ డా వద్ద గౌతమ్ ఆదాని సోలార్ కంపెనీకి 1.32 లక్షల ఎకరాలు కట్టబెట్టారు.ముకేశ్ అంబానీ సంస్థకు సోలార్ విండ్ పవర్ కొరకు 5.5 లక్షలు ఎకరాలు ఇస్తున్నారు.మన రాష్ట్రంలో ముఖేష్ అంబానీ రిలయన్స్ కంపెనీతో 500 కంప్రెస్ డ్ బయోగ్యాస్ ( సి బి జి) ప్లాంట్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎకరాలు ఇచ్చేలా ఎంవోయూ కుదుర్చుకుంది.లోగడ ఏపీ ఐఐసీ సంస్థకు 1,40,000 ఎకరాలు సేకరించగా ఇప్పుడు 44,000 ఎకరాల భూమి కొత్తగా ఇవ్వటానికి సిద్ధమైంది ప్రతి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కోరినచోట కోరుకున్నంత భూములు సన్నా చిన్న కారు బలహీనవర్గాల రైతులను తొలగిస్తూ అప్పగించటానికి హరితాంధ్రను పారిశ్రామిక ఆంధ్రగా మార్చటానికి సిద్ధం అవుతున్నారు.పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వం నుండి తీసుకున్న భూముల్లో పరిశ్రమలు పెట్టకుండానే బ్యాంకుల్లో తాకట్టు పెట్టి లక్షల కోట్లు రుణం తీసుకోవటం ఆ నిధులను వేరే అవసరాలకు వినియోగించుకోవడం రుణం చెల్లించకపోవడం ఆ తర్వాత రుణం బ్యాంకులు రద్దు చేయటం జరుగుతోంది.పన్నుల రూపంలో పేదలు ద్వారా వసూలు చేసిన సొమ్మును పారిశ్రామిక అభివృద్ధి ఉపాధి కల్పనా ముసుగులో కట్టబెట్టడం జరుగుతుంది.బలవంత భూసేకరణకు వ్యతిరేకంగా నిరుపయోగంగా ఉన్న భూములను తిరిగి రైతాంగానికి అప్పగించేలా ఉద్యమించాలి.సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను వంచిస్తూన్న పాలకవర్గాలు వారి జీవనాధారానికి పేదరికం శాశ్వత విముక్తికి ప్రతి ఒక్కరికి ఒక హెక్టార్ భూమి పంపిణీ చెయ్యాలి.దినవహి.హరినాథ్ సి.పి.ఐ ఎమ్.ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిమాండ్ చేశారు.

# అన్ని గ్రామాలలో ఉపాధి పని కల్పించాలి

### ఫేస్ యాప్ రద్దు చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీర శేఖర్....



**దేవనకొండ ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అన్ని గ్రామాల్లో పని అడిగిన వారందరికీ ఉపాధి పని కల్పించాలని పని కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని అధికారులు చిత్తశుద్ధితో లేరని పేర్కొన్నారు అదేవిధంగా ఉపాధి పనికి ఆటంకంగా ఉన్న ఫేస్ యాప్ ను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.

**వీరశేఖర్ డిమాండ్ చేశారు..**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధి హామీ పథకంలో సమస్యలపై ఆందోళనలో భాగంగా దేవనకొండ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మన ప్రాంతం పేదలకు ఒక వరం లాంటిది, వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత గ్రామీణ పేదలు వారి పొట్టకూటికోసం సుదూర ప్రాంతాలకు వలస పోయే వారు కొందరు, గ్రామంలోనే ఉంటూ ఉపాధి హామీ పనులను వినియోగించుకుంటూ గ్రామాల్లోనే అనేక కుటుంబాలు ఉన్నాయనీ డిసెంబర్ 2025 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబి జి గ్రామ్ జీ గా మార్చిన తర్వాత చట్టంలో అనేక మార్పులు చేసే ప్రయత్నం చేశారనీ, గతంలో గుర్తించిన పనులను చాలా గ్రామాల్లో పనులు కల్పించకుండా, మెటీరియల్ క్రింద చేసే పనులు చేపడుతున్నారు, తద్వారా చాలా గ్రామాల్లో పనులు జరగడం లేదన్నారు, గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో చివరిలో వందలాదిమంది పనులకు వస్తుంటే నేడు పదుల సంఖ్యలో మాత్రమే పనులకు హాజరవుతున్నారు, దీనికంతటికి కారణం రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాలు అడిగిన వారందరికీ పనులు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారనీ పేర్కొన్నారు అదే సందర్భంలో ఫేస్ యాప్ తెచ్చి పని ప్రదేశాల్లో సిగ్నల్స్ సరిగా లేక పేస్ యాప్ పనిచేయక చాలా మంది పని ప్రదేశాల నుంచి వెను తిరుగుతున్నారనీ కొందరు పని చేస్తున్నారు వారికి ఏ రకమైనటువంటి వేతనాలు చెల్లిస్తారు స్పష్టత లేదు, కనుక అడిగిన వారందరికీ పనులు కల్పించి, పేస్ యాప్ తొలగించి, పనిచేసిన వారం లోగో వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పని ప్రదేశాల్లో టెంట్ ,మెడికల్ కిట్లు ,కనీస సౌకర్యాలు కల్పించాలనీ పనిచేసిన వారంలోగా వేతనాలు చెల్లించాలినీ కోరారు ఉపాధి హామీ పనులలో రాజకీయ జోక్యం తగ్గించలని రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలనీ పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు గాయపడిన వారికి 1 ఒక లక్ష, మరణించిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలనీ ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వీరేంద్ర నాయుడు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ సీనియర్ నాయకులు బజారి రాముడు దొడ్డప్ప తెర్నేకల్ గ్రామ పెద్దలు నాగభూషణం డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర ఉపాధ్యక్షులు అనిల్ సంగం నాయకులు వీరప్ప మహబూబ్ బాషా లోకయ్య సుధాకర్ రవీంద్ర రామాంజనేయులు పాండురంగడు నరసప్ప బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు

### 76 లక్షలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్‌లలో పేదలకు ఉచిత అన్నదానం







**యర్రగొండపాలెం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అన్న క్యాంటీన్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం కోలాహలంగా నిర్వహించారు.నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమం,మౌలిక వసతుల అభివృద్ధి,వ్యవసాయం,యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు అన్ని విధాలుగా మేలు కలుగుతుందని వివరించారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు కారణజన్ముడని కొనియాడారు.అనంతరం చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి రూ. 76 లక్షలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అన్న క్యాంటీన్‌లలో పేదలకు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.దానిలో భాగంగా యర్రగొండపాలెం అన్న క్యాంటీన్‌లో ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని ఎరిక్షన్ బాబు స్వయం అన్నం వడ్డించి,వారితో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ,రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్లు కె సేవ్యా నాయక్,చెవుల అంజయ్య,టిడిపి సీనియర్ నాయకుడు చేకూరి సుబ్బారావు,మండలాల టిడిపి కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి,పోట్ల గోవింద, మేకల వలరాజు,నాయకులు మంత్రు నాయక్,తోట మహేష్ నాయుడు,బివి సుబ్బారెడ్డి,కామేపల్లి వెంకటేశ్వర్లు,పయ్యావుల ప్రసాద్,శనగ నారాయణరెడ్డి,కందుల నారాయణ రెడ్డి,కేసనపల్లి మల్లికార్జున,నెమలి పురి. సురేష్,మస్తాన్ వలి,ఇస్మాయిల్,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నందికొట్కూర్ పట్టణంలో మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని మద్యం దుకాణాలపై సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు స్వయంగా ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా దుకాణాలను పరిశీలించారు.తనిఖీల సమయంలో కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ సీ.ఐ జయరాం నాయుడు,నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్.ఐ జాఫరుల్లా తదితరులు పాల్గొన్నారు.అధికారులు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ సహాయంతో మద్యం అమ్మకాల విధానాన్ని పరిశీలించారు.మద్యం దుకాణాలు ఉదయం 10 గంటలకు తెరుచుకుని రాత్రి 10 గంటలకు మూసివేయాలని,బార్ అండ్ రెస్టారెంట్లు ఉదయం 10 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటలకు మూసివేయాలని కఠినంగా ఆదేశించారు.ఈ సమయ నియమాలను కచ్చితంగా పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఎక్సైజ్ ఐ ద్వారా సిబ్బంది ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నారో లేదో కూడా పరిశీలించారు.అలాగే వినియోగదారులకు విక్రయించే ప్రతి మద్యం సీసాను తప్పనిసరిగా స్కానింగ్ చేసి విక్రయించాలని సూచించారు.అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## జ్యూస్ స్టాలు వద్ద ఆగి ప్రజల మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు??


**ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలకేంద్రంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ఆకస్మికంగా జ్యూస్ తాగి వద్ద ఆగి సామాన్యుడిలా జ్యూస్ తాగడం అందరిని ఆకట్టుకుంది. ఎలాంటి అర్భటా లేకుండా సాధారణ వ్యక్తుల వ్యవహరించిన ఆయన వ్యక్తిత్వం అక్కడున్న ప్రజల్లో విశేష్ పొందిండి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు అక్కడికి వచ్చిన స్థానికులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్టాల్ యజమాని స్వయంగా చెల్లింపు చేయడం ఎద్వారా తన వెనియాన్ని మరొకసారి చాటుకున్న ఎమ్మెల్యే బాలరాజు గారు నాయకుడు ప్రజల మధ్య ఉండాలి అనే స్పష్టమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండలం ఎమ్మార్వో గారు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుళ్ళపల్లిలో చలివేంద్రం ప్రారంభం: వేసవి తాపాన్ని తీర్చేందుకు ఆలయ కమిటీ ముందడుగు




**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ రాంబాబు చెరుకుపల్లి ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి (గుళ్ళపల్లి): స్థానిక గుళ్ళపల్లి గ్రామంలోని శ్రీ గంగాంబికా సమేత ఆనందీశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నుండి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడమే ధ్యేయంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనితో పాటు, ప్రతి సోమవారం భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓగిరాల వీరాస్వామి, ఉల్లంగుంట శివరామకృష్ణ, గుర్రం వెంకటేశ్వరరావు, కాటూరి శ్రీనివాసరావు, బేతపూడి లక్ష్మీ వరప్రసాద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి అమ్మవారు



**మాచవరం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** వాసవి అమ్మవారి జయంతి వేడుకల్లో భాగంగా పిడుగురాళ్ల పట్నంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం అమ్మవారిని వివిధ రకాల గాజులతో ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## ఏఎల్‌పురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చలివేంద్రం ప్రారంభం- మజ్జిగ పంపిణీ

### -వేసవిలో ప్రయాణికులు, కూలీలకు శ్రీకామాక్షి విశ్వబ్రాహ్మణ వండ్రంగి పనివాళ్ళ సంఘం ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీటి సేవలు





**గొలుగొండ ఏప్రిల్ 20. (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏఎల్‌పురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి సోమవారం మార్కెట్ రోజున మజ్జిగ, ఇతర రోజుల్లో చల్లటి మంచినీరు అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, రోజువారీ వ్యాపారస్తులు, ఉపాధి హామీ కూలీలకు ఇది ఉపయుక్తంగా నిలుస్తుంది. పంచాయతి కార్యదర్శి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు బర్నికల ప్రసాద్, అధ్యక్షులు తామరపల్లి శివ, వైస్ ప్రెసిడెంట్ గోర్లి తాతాజీ, కార్యదర్శి శ్రీశైలపు శివప్రసాద్, కోశాధికారి బర్నికల మణికంఠ, స్పీకర్ కట్టుమల శ్రీను తదితరులు పాల్గొన్నారు. పెరుగు గ్లాసులు అందించిన దిమిలి ఆనందం, దిమిలి రమణకు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వింజరపు వీరబాబు, సిగ్గె నాని, వంగ నాగేశ్వరావు, కొమ్మోజ్ ప్రసాద్ తదితర సభ్యులు హాజరయ్యారు.

## పేటలో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి నలుగురు అరెస్టు



**చిలకలూరిపేట ఏప్రిల్ 20 ( అఖండ భూమి న్యూస్);** పట్టణంలోని ఎన్.ఆర్.టి సెంటర్ సమీపంలో గల సరళ నర్సింగ్ హోమ్ వీధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార కేంద్రంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ముందస్తు సమాచారంతో, సోమవారం సాయంత్రం అర్బన్ సి.ఐ పి. రమేష్ తన సిబ్బందితో కలిసి ఒక ఇంటిపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ మహిళతో పాటు, విటుడు మరియు మరో ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 3,650 నగదు మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సింగల్ విండో చైర్మన్ ముత్తు జావలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త....!!




**నందికొట్కూరు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నారా.చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని సొసైటీ చైర్మన్ ముర్తుజావలి తాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.పట్టణంలో తీవ్ర ఎండ లతో ప్రజలు ఇబ్బందులు లేకుండా త్రాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా పాత బస్టాండ్ మున్సిపల్ ఆఫీస్ మెయిన్ రోడ్ నందు మరియు పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర చలివేంద్రాలని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ చలివేంద్రాల ప్రారంభోత్సవాన్నిముఖ్య అతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ప్రారంభించారు.తెలుగుదేశం పార్టీ నారా.చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎన్నో పథకాలు అభివృద్ధిని అందిస్తూ వారి అడుగుజాడల్లో నడుస్తామని వారి సేవను పునికిపుచ్చుకొని ప్రజలకు మేము కూడా మా వంతు సేవలందిస్తామని ముర్తుజావలి (సొసైటీ చైర్మన్)తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు అసాధ్యాలను సుసాధ్యం చేయగలరు : చిలకలూరిపేట మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం

### పల్నాడు జిల్లా టాపర్ షేక్ షాజీయాకు ఘన సన్మానం



**చిలకలూరిపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు అసాధ్యాలను సుసాధ్యం చేయగలరని చిలకలూరిపేట మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. స్థానిక కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇంటర్ ఫలితాల్లో 991 మార్కులతో జిల్లాలోనే టాపర్‌గా నిలిచిన ఆయన కుమార్తె షేక్ షాజీయాను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు, ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా డి ఈ ఈ అబ్దుల్ రహీం మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచనలు చేశారు,పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం జరిగిన పరీక్షలలో ?1000కి గాను 991 మార్కులు సాధించి పల్నాడు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన షాజీయా కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ?ముఖ్య అతిథులు పాఠశాల హెచ్.ఎం కాకుమాను అంజన్నరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో భారత్ కి వీరపుత్ర కథ సినిమా షూటింగ్ సందడి





**కిర్లంపూడి ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత్ కి వీర పుత్ర కథ సినిమా షూటింగ్ సందడి చేసింది.బికె ఫిల్మ్ పేరుతో నిర్మిస్తున్న ఈ సినిమాలో హీరోగా మాజేటి పవన్, హీరో హిన్ గా ప్రత్యుష నటిస్తున్న ఈ సినిమాకు నిర్మాతగా డా. బీన మాజేటి, డైరెక్టర్ మాజేటి పవన్, మూవీ మేనేజర్ గా డాక్టర్ ఆళ్ళ స్వామి వెంకట్, వ్యవహరిస్తున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్టులుగా ఉప ప్రధాని గా రాపేటి పెద్ద, ఎంపిగా కిర్లంపూడి రాంబాబు (కెవిఎస్ఆర్) కబడ్డీ ఎంపైర్ గా రాపేటి దొరబాబు, నటిస్తున్నారు. కిర్లంపూడి లో సినిమా షూటింగ్ సందర్భంగా ఈ కార్యక్రమానికి పలువురు గ్రామ పెద్దలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు, మాజీ సొసైటీ చైర్మన్ చదలవాడ బాబి,టిడిపి నాయకులు తూము కుమార్, జగ్గంపేట అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్, వైసిపి నాయకులు పెంటకోట నల్లబాబు,యల్లపు శివ, కిర్లంపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు నైజాన బాబ్జి,(రఘు)డాక్టర్ మహేష్, పలువురు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## చెరుకుపల్లిలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు 76 జన్మదిన వేడుకలు




**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** సిహెచ్ రాంబాబుచెరుకుపల్లి, ఏప్రిల్ 20, అఖండ భూమి న్యూస్ ) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు సోమవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో పార్టీ నాయకుడు కొనకాల రవి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య అధ్యక్షత వహించగా బాపట్ల పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజరీ సెక్రెటరీ మల్లాది రామకృష్ణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మొఖంమాటం రాధాకృష్ణమూర్తి, పలువురు ప్రముఖులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు సీఎం జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి నవ్యాంధ్ర సాధకుడు కేవలం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల్లో జరుగుతున్న అభివృద్ధి ఇందుకు నిదర్శనమని పలువురు ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కొనకాల రవి కిరణ్ వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మర్రివాడ పావని ప్రసాద్, రావూరి ఆంజనేయులు, గాదే సాంబశివరావు, గోగినేని వసుధ, చక్రవర్తి , ఆసిఫ్ అలీ, కనగాల రాము, కొడాలి శ్రీనివాసరావు, అలుమోలు చిరంజీ రెడ్డి, అలుమోలు దుర్గారెడ్డి, ఆకురాతి బ్రదర్స్, మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# సామాన్యులపై రెవెన్యూ సిబ్బంది హల్ చల్

**అక్రమ గ్రావెల్ లారీలను అడ్డుకోలేని వారికి సామాన్యుల పాకలు పీకే అధికారం ఎక్కడిది**

**రెవెన్యూ శాఖపై ధ్వజమెత్తిన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ**





**శంఖవరం, ఏప్రిల్ 20, (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన శంఖవరంలో సోమవారం విచిత్ర సంఘటనలు చోటుచేసుకున్నాయి. బాధితుల తరపున రెవెన్యూ సిబ్బందిపై సోమవారం పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లగా అందుబాటులో లేని రెవెన్యూ అధికారులు, దీనితో తన వినతి పత్రాన్ని కార్యాలయం ఎదుట గల మహాత్మా గాంధీ, అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే విగ్రహాలకు వినతి పత్రాన్ని అందిస్తూ తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మేకర్ కృష్ణ మాట్లాడుతూ, ప్రతిరోజు శంఖవరం గ్రామం మీదగా వందల కొలది అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీలను అడ్డుకోలేని రెవెన్యూ అధికారులకు అర్హులైన పట్టాదారుల పాకలను పీకే అధికారం ఎక్కడిదని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ధ్వజమెత్తారు. శంఖవరంలోని వైష్ణవ మాన్యం కాలనీలో 1989లో ప్రభుత్వం నుండి స్థలాలు పొందిన పట్టాదారులు వారి వారి స్థలాల్లో పాకలు వేసుకోగా, పై అధికారుల నుండి ఎటువంటి ఉత్తర్వులు లేకుండా రాజకీయ నాయకుల మౌఖిక ఆదేశాలతో పాకలు పీకేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు శంఖవరం . ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కృష్ణ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరగవలసిన గ్రీవెన్స్కు బాధితులు వస్తున్నారనే సమాచారంతో తహసిల్దారు డిప్యూటీ తహసిల్దారు గైర్హాజరయ్యారని ఆరోపించారు. బాధితుల పాకలను పీకి వేసిన విఆర్వోలు ఇరువురిని సస్పెండ్ చేసేదాకా తమ పోరాటం సాగిస్తామని కృష్ణ పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు శంఖవరం అభివృద్ధి కమిటీ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ నిరసనలో రేలంగి వెంకట సత్యనారాయణ (దొంగబాబు), బొమ్మిడి చిట్టిబాబు, పర్వత రామకృష్ణ, రోతు వెంకటేష్, జట్లా నూకబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రాజగోపురం శంకు స్థాపన మహోత్సవంలో పాల్గొన్న: ప్రత్తిపాటి





**చిలకలూరిపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని, కళామందిర్ సెంటర్ నందు వేంచేసియున్న శ్రీ గంగా బాలత్రిపుర సుందరి సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నూతన రాజగోపురం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు,ఆలయ కమిటీ సభ్యులు,టీడీపీ,జనసైన ,బిజెపి కూటమి పార్టీ నేతలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన జన సైనికులు





**తుని ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కు సర్జరీ జరగడంతో ఆయన ఆరోగ్యం బాగుండాలని తుని పట్టణంలోని ఆంజనేయ స్వామి గుడిలో నియోజకవర్గ సమన్వయకర్త చోడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించాయి. స్వామివారికి ప్రత్యేక అర్చన, అభిషేక పూజా క్రతువులను జనసేన నాయకులు జరిపించారు. తమ అధినేత సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు

# గ్రామాలలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలి

**సిపిఎం డిమాండ్....**



**మోత్కూరు ఏప్రిల్ 20 (అఖండభూమి న్యూస్):** గ్రామాలలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు, ప్రజాప్రతిని తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిపిఎం పార్టీ గెలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలో సర్వే నిర్వహించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామికి వివిధ రిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఒక అమ్మాయిని మాట్లాడుతూ రాగి బావి గ్రామ పంచాయతీగా ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు గడిచిన నేటికీ సొంత పంచాయతీ భవనం లేదని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీకి సొంత భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని చెప్పారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో గ్రామంలో దాన్యం అమ్ముకోవడానికి రైతులు ఇతర గ్రామాలకు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం, సిసి రోడ్లను నిర్మించి, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను, పెన్షన్లను అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, సిపిఎం పార్టీ మండల నాయకులు పానుగుల రమేష్, సీనియర్ నాయకులు ఎన్నం వెంకట్రెడ్డి, మహిళా నాయకురాలు ఎన్నం జయమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# బంగారం లాంటి గోదావరి ఇసుక అవుతుంది

**సిపిఎం మండల కార్యదర్శి బత్తుల ఆరోపణ...**



**బూర్గంపాడు ఏప్రిల్ 20 (అఖండభూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని బంగారం లాంటి ఇసుక దొంగల పాలు అవుతుందని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలించడం వల్ల లక్షల రూపాయలను ఇసుక గోపినిదారులు సంపాదించుకుంటున్నారని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించి అక్రమ ఇసుక రవణాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. పినపాక, పట్టి నగర్, సోంపల్లి, బూర్గంపాడు, నాగినేని పోలు, రెడ్డిపాలెం, సారపాక, మోతే పట్టి నగర్ పరిధిలో తెల్లవారుజామున విపరీతంగా ఇస్తా రాజ్యాంగ ఇసుకను అక్రమంగా తరలిస్తూ, పట్టపగలు సైతం సారపాక, తాళ్ల గుమ్మూరు ప్రాంతాలలో నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ ఇసుక వ్యవహారం ప్రభుత్వ కన్సయ గల లోనే నడుస్తున్నట్లు ప్రజలు అనుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక మాఫియా గ్యాంగ్ ఆగడాలకు ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయకుంటే భవిష్యత్తులో ఇసుక దొరకకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అక్రమ ఇసుక వ్యాపారానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నా క్యాంటీన్‌లో సామాన్యులతో కలిసి భోజనం చేసిన :ప్రత్తిపాటి

**అభివృద్ధి ప్రదాతకు ఘనంగా బర్త్‌డే విషెస్..**

**మిఠాయిల పంపిణీ**

**చిలకలూరిపేట ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నవ్యాంధ్ర నిర్మాత, తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు చిలకలూరిపేట నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో జరిగాయి. సోమవారం ఉదయం నుంచే పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని, బాబు ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు.

**అన్నా క్యాంటీన్లలో పేదలతో కలిసి..**

పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, మరియు నరసరావుపేట సెంటర్‌లలోని అన్నా క్యాంటీన్లను ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న ఆయన, అనంతరం సామాన్య ప్రజలతో కలిసి వరుసలో కూర్చుని అన్నా క్యాంటీన్ భోజనాన్ని ఆరగించారు. భోజన నాణ్యతను పరిశీలించి, అక్కడికి వచ్చిన వారితో ముచ్చటించారు.

**అమరావతి నిర్మాణంలో చంద్రబాబు పాత్ర చరిత్రాత్మకం : ప్రత్తిపాటి**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. "రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దార్శనిక నాయకుడు చంద్రబాబు



నాయుడు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంలో ఆయన పోషిస్తున్న పాత్ర చారిత్రాత్మకం. పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఆయన ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్లు పేదల పాలిట కల్పవృక్షాలుగా మారాయి" అని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అలుపెరగక శ్రమిస్తున్న ఆయనకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**పండుగలా వేడుకలు...**

ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు చోట్ల కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.మజ్జిగ పంపిణీ,మంచినీటి చలివేంద్రాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్





అధికారులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం, మండలంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య సోమవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభ కార్యక్రమాలకు ప్రజలతో కలసి పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బస్ స్టాండ్, పాతగుట్ట రోడ్డులో వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణంలోని 2వ వార్డు, 3వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రహదారి సౌకర్యాలు మెరుగుపడటం వల్ల ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. యాదగిరిగుట్టలో





ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం కోసం 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. భవిష్యత్తులో ఈ ఆస్పత్రి ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సేవలను స్మరించుకున్నారు. పట్టణంలో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు పట్టు బట్టలు అందజేసి, శుభాకాంక్షలు





తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల మాట్లాడుతూ యాదగిరిగుట్ట ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషచేస్తోందనిని తెలిపారు, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, వ్యవసాయం, గృహ నిర్మాణం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల అవసరాల మేరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ఏ టి సి, ఐ టి ఐ కళాశాలల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన : కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఏ టి సి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ) మరియు ఐటిఐ కళాశాలలో నూతన భవనాల నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ స్థలాన్ని చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో చండూరు రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..ఏ టి సి మరియు ఐటిఐ కళాశాలల నిర్మాణాలను ఒకే క్యాంపస్ లో ఉండే విధంగా ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవో మరియు ఎమ్మార్వోలకు సూచించారు.. వెంటనే నల్గొండ కలెక్టర్ కి ఫోన్ చేసి 5 ఎకరాల ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో వేగంగా పనులు జరగాలని సూచించారు..అనంతరం ఇటీవల చండూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం కొరకు బంగారిగడ్డ శివారులో శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని సందర్శించి... భవిష్యత్తు 50 సంవత్సరాలకు ఉపయోగపడే విధంగా మెయిన్ రోడ్డుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణం ఉండాలని పక్కనే ఉన్న దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఫోన్ చేసి తెలిపారు..వెంటనే స్పందించిన కమిషనర్ నివేదిక తెప్పించుకొని వెంటనే దేవాదాయ శాఖకు చెందిన భూమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, సర్వేయర్ నాగరాజు, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాస్ తో పాటు చండూరు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# చండూరు మున్సిపాలిటీ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి స్థల పరిశీలన...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మున్సిపాలిటీలో ప్రధాన రహదారి విస్తరణ తర్వాత సెంటర్లో బస్సు షెల్టర్ల నిర్మాణం చేపట్టే స్థలాలను పరిశీలించారు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..నల్లగొండ వైపు వెళ్లే వారికి మర్రిచెట్టు సమీపంలో మాల్ మర్రిగూడెం వైపు వెళ్లే వారికి హైస్కూల్ సమీపంలో బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని,ఆ బస్సు షెల్టర్లలో ఆధునిక మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు కు సూచించారు..ఎమ్మెల్యే వెంట చండూరు మున్సిపాలిటీ మండల ముఖ్య నాయకులు ఉన్నారు...

# పరిశ్రమలో కార్మికునికి గాయాలు....



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 20 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ (పేలుడు పరిశ్రమ) లోని సి11, ఎల్5 యూనిట్లో రసాయనాలను మిశ్రమం చేసే సమయంలో ఒక్కసారిగా మంటలు తెగిసిపడడంతో అందులో పనిచేస్తున్న మిరియాల క్రాంతికి మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు ఆయనను, మరో కార్మికుడు కోట ఎల్లయ్య లను హుటాహుటిన హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు.....

# సమాజంలో అంగన్వాడీ టీచర్లది గురుతర బాధ్యత...!

**అంగన్వాడి టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తా**

**గతంలో ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్ళలేని పరిస్థితి**

**ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఈ ప్రజా ప్రభుత్వంలో ఉంది**

**అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**











**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** గత పాలకుల పాలనలో ప్రజా సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఉండేది కాదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ చిన్న ప్రజా సమస్యలైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు ఇతర ప్రజాప్రతినిధులకు ఉందని అన్నారు ఎం.ఎల్.ఏ మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు...ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫార్మ్ ను అందజేశారు..అంగన్వాడీ టీచర్లు సమాజంలో గురుతల బాధ్యతను నిర్వహిస్తున్నారని పేరుకు వాళ్లు చేసే పోస్ట్ చిన్నదైనా బాధ్యతలు మాత్రం పెద్దవన్నారు...ఆరు సంవత్సరాల లోపు బాల బాలికల ను కన్నతల్లు లాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నారని వారికి ప్రభుత్వం ఎంత చేసిన తక్కువేనన్నారు..అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు...అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్సుని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను రుచి చూశారు..ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్,

# జుట్టు, చర్మం అందం రెట్టింపు






సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**


రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను



తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..


**ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..**

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

**ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం**

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం**



ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

**ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..**

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# బెల్లంపల్లిలో నారా చంద్రబాబు నాయుడు జన్మ దిన వేడుకలు




**బెల్లంపల్లి ఏప్రిల్ 20(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని టీఎన్టీయూసి కార్యాలయంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఆయన సమైక్య ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు హైదరాబాదును హైటెక్ సిటీ హబ్ గా మార్చి లక్షలాదిమందికి తెలంగాణలో ఉపాధి అవకాశాలు కల్పించారు.అతని హయామ్ లోనే హైదరాబాదులో రింగ్ రోడ్డు ను ప్రవేశపెట్టాడు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన నాయకుడు చంద్రబాబు విలక్షణ రాజకీయ నాయకుడిగా పేరుంది ఆయన ఆలోచనలకు భిన్నంగా ఉండేవి. కంప్యూటర్ హబ్ మొదలైనప్పుడు రానున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసించేది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి రంగమే మనీ గుర్తించి దానికి అనుగుణంగా చక చక పావులు కదిపిన నాయకుడు ఈరోజు కంప్యూటర్లు కూడు పెడుతున్నాయి. చంద్రబాబు ముందుకెళ్లడం వలన నేడు హైదరాబాద్ హైటెక్ సిటీగా ప్రపంచ పటంలో నిలవగలిగింది,అలాగే తెలంగాణలో ఉన్నటువంటి ఏకైక బొగ్గు సమస్త సిరుల మాగాణి సింగరేణి తల్లిని బిఐఎఫ్ఆర్ లోకి వెళ్లకుండా 1263 కోట్ల రూపాయలు కేంద్రం వద్ద అప్పుగా తీసుకువచ్చి సింగరేణిని కాపాడడం జరిగింది.నిరుద్యోగులకు పరుగు పందెం ద్వారా ఒక్క నయాపైసా లంచం లేకుండా 40,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది సింగరేణి సంస్థ లాభాల బాటలో నడుస్తే 10% వాటా ఇస్తానని చెప్పి కార్మికులకు 10 శాతం లాభాల వాటా ఇవ్వడం జరిగింది. తెలంగాణలో ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా చేసినారు అలాంటి గౌరవ చంద్రబాబు నాయుడు కు భగవంతుడు ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని ఆయన సేవలు ఇరు తెలుగు రాష్ట్రాలకు అవసరమని తెలిపారు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గ ఆఫీసులో కేకును కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.మణిరామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు ఎస్సీఎల్యు



ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ,బొల్లు మల్లయ్య పట్టణ ఉపాధ్యక్షులు గజ్జె దుర్గయ్య అలువాల కుమార్ ఎస్.కె అస్గర్ బాషా,మోసాడి గోపాల్,బి.సత్యనారాయణ,ఆర్. గంగాధర్ గౌడ్,బి.కుమార్,ఎం.రాజయ్య, పుల్లూరి పోశం తదితరులు పాల్గొన్నారు...

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిధులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

## రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ను కలిసిన మున్సిపల్ చైర్మన్





**ఆలేరు ఏప్రిల్ 20. అఖండభూమి న్యూస్):** రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఎం ఏ) టి కే శ్రీదేవిని హైదరాబాద్ లోని ఆమె కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సి డి ఎం ఏను తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదనంతరం ఈ ఎన్ సి ని గారిని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి ఏఈని నియమించాలని కోరారు. 15 కోట్ల నగర అభివృద్ధి నిధుల పనులు, 15 కోట్ల రూపాయల యు ఎఫ్ ఐ డి సి నిధుల పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు సహకరించలని కోరారు. అనంతరం అదనపు డిపిసిపిని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి టౌన్ ప్లానింగ్ అధికారిని కేటాయించలని అన్నారు. సానుకూలంగా స్పందించిన వారు తమ వంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు.

## అంగరంగ వైభవంగా సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట




మాట నిలబెట్టుకున్న గ్రామ పెద్దలు,

భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం..

**వెల్దుర్తి ఏప్రిల్ 20 (అఖండ భూమి)** : వెల్దుర్తి మండలంలోని అల్లు గుండు గ్రామంలో శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ మహోత్సవం గ్రామానికి ఆధ్యాత్మిక కాంతిని చేకూర్చింది. గ్రామ పెద్దలు శ్రీరామ్ రెడ్డి సంకల్పంతో, 2021లో సర్పంచ్ పదవి వచ్చినప్పుడు గుడి నిర్మాణం చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గ్రామ ప్రజల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించి, ధ్వజస్తంభ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, పోతురాజు ప్రతిష్టలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో గ్రామ ప్రజలు, భక్తులు భారీగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమం నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందని, భక్తి భావం మరింత బలపడుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్బండ సమీర్ కుమార్ రెడ్డి, బింగి దొడ్డి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు






వెల్దుర్తిలో టిడిపి శక్తి ప్రదర్శన

**వెల్దుర్తి, ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి **Nara Chandrababu Naidu** జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలను టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం విశేషం. టిడిపి కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు నినాదాలతో ముందుకు సాగి, అనంతరం పాత బస్టాండ్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి. బలరాం గౌడ్, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, పుల్లగుమ్మి వెంకటేశ్వర్ రెడ్డి, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, యువ నాయకులు సుధాకర్ గౌడ్, బోగోలు అమర్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.